



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 11 జూలై 2025 పేజీలు 15


### దశాబ్దాల కాలపు వరద నీటి ముంపు

# సమస్యకు ఇక చెక్

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దశాబ్దాల కాలంగా గౌతంనగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో నెలకున్న వరద నీటి ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసు కుంటున్నానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.గురువారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని రాజా శ్రీనివాస్ నగర్ లో రూ 1 కోటి మూడు లక్షలతో నూతనంగా చేపట్టబోయే బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే, డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తో కలిసి శంకుస్థాప న చేశారు. అనంతరం ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి మాట్లాడు తూ ..మిర్జాలగూడ, వెంకటాద్రి నగర్, రాజానగర్, రాజా శ్రీని వాస్ నగర్ తదితర ప్రాంతాలలో ప్రతి యేటా వర్షాకాలంలో వరద ముంపుకు గురవుతున్నాయని తెలిపారు. ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసమే బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపట్టామని చెప్పారు. ఈ పనులు పూర్తయితే ఆయా కాలనీలలో వరద నీటి ముంపు సమస్య శాశ్వతంగా దూరమైనట్లేనన్నారు. ఈ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి, సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ దివ్య జ్యోతి, మాజీ కార్పొరేట ర్ జగదీష్ గౌడ్, నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంక న్న, ఏకే మురుగేష్, మండలి చిన్నయాదవ్, మేకల రాముయా దవ్, హేమంత్ పాటిల్, కాలనీవాసులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

### ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖంగా ఉండాలి

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : సనత్ నగర్ ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో ఉన్న అన్ని సాయిబాబా దేవాలయంలో ప్రజల కోసం ప్రజలతో కలిసి ప్రత్యేక పూజలను జరిపించారు. లివెస్ట్ మారేడ్ పల్లిలి లో....వెస్ట్ మారేడ్ పల్లి లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు. ఆలయంలోని శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహానికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా అభిషేకం చేసి పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, ఆలయ చైర్మన్ రేపాల వెంకటేశ్వర్లు, ఈ ఓ అరుణ కుమారి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకుల హరికృష్ణ, మహేష్ యాదవ్, సభ్యులు నర్సింగ్ రావు, రాంమోహన్, పద్మజ తదితరులు ఉన్నారు.మోండా డివిజన్లి లో...మోండా డివిజన్ లోని పాలికా బజార్ లో గల సాయిబాబా దేవాలయాన్ని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించారు. స్వామికి పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, ఆలయ కమిటీ సభ్యులు వెంకట్రావ్, శంకర్ రావు, గడ్డం రాజేష్, %దీ=హా% పార్టీ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, ఆకుల హరికృష్ణ, నాగులు, రాములు, మహేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

**బన్సీలాల్ పేట డివీజన్లీ లో..** బన్సీలాల్ పేట డివిజన్ లోని పద్మారావు నగర్ లో గల శ్రీ షిర్డీసాయి బాబా దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా మిగతా 2లో

# స్టాండింగ్ కమిటీలో 14 అంశాలు, రెండు టేబుల్ ఐటమ్‌లకు కమిటీ ఆమోదం

### నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం 5వ స్టాండింగ్ కమి టీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో జరిగింది. కమిటీ సమావేశంలో 14 అంశాలు, రెండు టేబుల్ ఐటమ్ లకు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ తెలిపారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమీష నర్ ఆర్.వి కర్ణన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి, బానోతు సుజాత, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, పర్వీన్ సుల్తానా, డా.ఆయేషా హుమేరా, మహమ్మద్ సలీం, బాత జబీన్, మహాలక్ష్మి రమన్ గౌడ్, సి.ఎన్.రెడ్డి, మహమ్మద్ బాబా ఫసియుద్దీన్, వి.జగదీశ్వర్ గౌడ్, బూరుగడ్డ పుష్ప పాల్గొన్నారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్లు రఘు ప్రసాద్, సత్య నారాయణ వేణుగోపాల్, సుభద్ర, పంకజ, గీతా రాధిక, మంగతాయారు, జోనల్ కమిషనర్ లు హేమంత్ కేశవ్ పాటిల్, హేమంత్ సహదేవ్ రావు, అపూర్వ్ చౌహాన్, రవి కిరణ్, వెంకన్న, సిసిపి శ్రీనివాస్, సి ఈ లు కోటేశ్వర రావు, సహదేవ్ రత్నాకర్, అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్ మిగతా 2లో



## ఘనంగా బిజెపి పార్టీ సీనియర్ నాయకురాలు కే సుజాత జన్మదిన వేడుకలు



చందానగర్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో బీజేపీ సీనియర్ నేత, మహిళా మోర్చా మరియు దిశా కమిటీ సభ్యురాలు కే సుజాత జన్మదిన వేడుకలు కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి మిత్రులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను మహిళలకు అందిస్తూ, ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్న సుజాత కోవిడ్-19 లాక్‌డౌన్ సమయంలో అందరితో పాటు తన సేవలు అందించారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో నాగారాజు యాదవ్, రాజు ముదిరాజ్, వినోద్ కుమార్ ముదిరాజ్, సాయిచందు ముదిరాజ్, రజనీ, జ్యోతి, శిరీషా, 113వ డివిజన్ గౌతం నగర్ భూత్ అధ్యక్షులు చిట్ల కుందన్ ముదిరాజ్, చిట్ల శివకుమార్ ముదిరాజ్, పీఆర్ %ఽ% మీడియా కన్సల్టెంట్ ఉన్నారు ఈ సందర్భంగా సుజాత తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

## సాయిబాబా ఆలయాలలో గురుపూర్ణిమ వేడుకలు

### పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి ,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ లోని తారానగర్, రాజీవ్ గృహకల్ప, గచ్చిబౌలి డివిజన్ లోని నేతాజీనగర్ పలు కాలనీలలోని సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ వారి పిలుపు మేరకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. తెల్లవారు జాము నుంచే సాయిబాబా దేవాలయానికి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఏది ఆశించకుండా గురువు తన శిష్యులకు విద్యను నేర్పిస్తారు. దాంతో శిష్యుడు తన సర్వస్వం గురువుకి అంకితం చేశాడు. ఇది గురు శిష్యుల సంబంధం, ఏ రకమైన పేగుబంధం లేని పరమాత్మ సంబంధమని పేర్కొన్నారు. గురువులను ప్రతి విద్యార్థి గౌరవించుకునేందుకు కృషి చేయాలని, అప్పుడే సంస్కారవంతమైన విద్య లభిస్తుందని వివరించారు. విద్యార్థులు గురువు బాటలో నడిస్తే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అందుకునేందుకు వీలుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, నారాయణ, లక్ష్మణ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బసవయ్య, మనోజ్, శ్రీనివాస్, కుమార్, మహేందర్, షఫీ మహిళలు చంద్రకళ, లక్ష్మి, కుమారి, సుధారాణి, గంగ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు





**మొదటి పేజీ తరువాయి :** ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, గురువు సాయి కుమార్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించి ఆశీర్వదించారు. అదేవిధంగా న్యూ బోయిగూడ లోని సాయిబాబా ఆలయంలో కూడా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, పద్మారావు నగర్ బీ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, ఆలయ కమిటీ సభ్యులు మహేష్, పాండు, సాయి నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్ కుమార్, మహేందర్ గౌడ్, కుమార్ యాదవ్, అంబులెన్స్ సురేష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. **అమీర్ పేట డివిజన్‌లో లో...** గురు పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం అమీర్ పేట డివిజన్ లోని శ్రీ షిర్డీసాయి బాబా దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి, ఆలయ ఈవో నరేందర్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోష్ కుమార్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, గోపిలాల్ చౌహాన్, కూతురు నర్సింహ, బలరాం, హరిసింగ్, జితేందర్ శుక్లా, సురేష్ గౌడ్, భూపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## స్టాండింగ్ కమిటీ లో 14 అంశాలు, రెండు టేబుల్ ఐటమ్‌లకు కమిటీ ఆమోదం

**మొదటి పేజీ తరువాయి :**సహాయ ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. **స్టాండింగ్ కమిటీ ఎజెండా అంశాలు:** 1. సరూర్‌నగర్‌లోని పెద్ద ట్యాంక్ బండ్ మరమ్మతులు, బలోపేతం కోసం రూ.5.60 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టేందుకు షార్ట్ టెండర్ పిలవడానికి పరిపాలన అనుమతికి కమిటీ ఆమోదం. 2. తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సికింద్రాబాద్ కు జులై 19, 2025 నుండి 18 జులై 2028 వరకు 3 సంవత్సరాల వరకు తూర్పు వైపు ఉన్న (7110) ఎస్ ఎఫ్ టి, నార్త్ వైపు ఉన్న 2500 ఎస్ ఎఫ్ టి ని ఆగస్టు 20, 2025 నుండి ఆగస్టు 19, 2028 వరకు, సౌత్ వైపు ఉన్న పోర్షన్ 2020 ఎస్ ఎఫ్ టి ని జులై 1, 2025 నుండి జూన్ 30, 2028 వరకు బుద్ధ భవన్ 4వ అంతస్తులో ఉన్న ప్రభుత్వం నిర్దేశించిన మేరకు లీజుకు ఇవ్వడానికి కమిటీ ఆమోదం.3. బుద్ధ భవన్ లో హైడ్రా కార్యాలయానికి జీహెచ్ఎంసి యాక్ట్ ప్రకారంగా ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 25 తేదీ 30-01-2018 అనుసరించి 3 సంవత్సరాల పాటు 19/08/2024 నుండి 18/08/2027 వరకు లీజుకు ఇవ్వడానికి కమిటీ ఆమోదం. 4. లీజు భూములను ఫ్రీ హోల్డ్‌గా మార్చడం కోసం నల్లగుట్ట, న్యూ బోయిగూడ %ఽ% ఔదయ్య నగర్‌తో సహా రాంగోపాల్‌పేటకు సంబంధించిన లీజు భూములను ఫ్రీ హోల్డ్‌గా మార్చడానికి, కన్వేయన్స్ డీడ్ అమలు చేయడానికి కమిటీ ఆమోదం.5. శాస్త్రి పురం ఆర్ఓబి నుండి ఇన్నర్ రింగ్ రోడ్డు (మెహఫిల్ హోటల్) వరకు రూ.495 లక్ష్యం వ్యయం తో 100 ఫీట్స్ రోడ్డు వెడల్పు చేయుటకు కమిటీ ఆమోదం.6. వనస్థలిపురం నుండి వయా సాహెబ్ నగర్ మీదుగా ఓల్డ్ హయత్ నగర్ వరకు,18 మీటర్లు నుండి 24 ఫీట్ల రోడ్డు వెడల్పు చేయుటకు మిస్సింగ్ లింక్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వానికి తెలియజేసి మాస్టర్ ప్లాన్ కొరకు 102 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.7. కూకట్ పల్లి జోన్ మూసాపేట్ సర్కిల్ బాలాజీ నగర్ పరిధిలో కైతలాపూర్ ఫ్లై ఓవర్ కింది భాగంలో స్పోర్ట్స్ ఏరియాలో ఓ అండ్ ఎం కొరకు ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ ద్వారా బేస్ రేటు రూ.30,000 అద్దె చెల్లింపు ఒక సంవత్సరం కాలనీకి ఇవ్వడానికి కమిటీ ఆమోదం.8. కమిషనర్ కు ఉన్న కొన్ని అధికారాలను అడిషనల్ కమిషనర్ (అడ్మిన్)కు అప్ప జెప్పుటకు కమిటీ ఆమోదం. 9. జీహెచ్ఎంసి కమిషనర్ అధికారాలను అడిషనల్ కమిషనర్ (ఫైనాన్స్)కు అప్పగించుటకు కమిటీ ఆమోదం.10. సర్కిల్ 26 లో గాజులరామారం గ్రామం సర్వే నంబర్ 307, 308 గల జీహెచ్ఎంసి కి చెందిన భూమి రక్షణతో పాటు కాపాడుకునేందుకు రూ. 585 లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణానికి టెండర్లు పిలవడానికి పరిపాలన మంజూరుకు కమిటీ ఆమోదం. 11. భవన నిర్మాణ అనుమతి దరఖాస్తు ప్రాసెస్ చేయడానికి జీహెచ్ఎంసీ చట్టంలోని సెక్షన్ 450 %ఽ 455-ూ% కింద కొన్ని అధికారాలను జోనల్, సర్కిల్ కార్యాలయాలకు అప్పగించడానికి కమిటీ ఆమోదం.(1) జీహెచ్ఎంసీ చట్టం 1955 ప్రకారం సెక్షన్ 119 కమిషనర్ కు ఉన్న డెలిగేషన్ పవర్ ను టీ.ఎస్.బి పాస్ 2020 యాక్ట్ ప్రకారం గా విడుదల అయిన ప్రభుత్వ ఉత్తర్వు 200 తేదీ 16-11-2020 లోబడి ఉన్న నిబంధనల మేరకు తక్షణ రిజిస్ట్రేషన్, తక్షణ అప్రూవల్ కేటగిరీలో వర్క్ ప్రారంభం కాని అనుమతుల లేఖ జారీ చేయని సందర్భంలో మాత్రమే రద్దుకు డిప్యూటీ కమిషనర్ కు అప్పగించారు. (2) టి.ఎస్.బి-పాస్ చట్టం 200 తేదీ 16-11-2020 తేదీ 16-11-2020, జారి చేయబడిన నిబంధనల మేరకు డిప్యూటీ కమిషనర్ జారి చేసినా తక్షణ రిజిస్ట్రేషన్, తక్షణ ఆమోదం జారి చేసినా బిల్డింగ్ పర్మిషన్ (పని ప్రారంభ లేఖతో సహా రద్దు చేయుటకు జోనల్ కమిషనర్ కు అనుమతికి కమిటీ ఆమోదం.(3) చట్టంలోని సెక్షన్ 455/%ూ% క్రింద దాఖలు చేసిన దరఖాస్తు లో అనుమతి పొందకుండా అట్టి సెక్షన్ నిబంధనలు నెరవేర్చిన తర్వాత ప్రస్తుత నిబంధనల మేరకు అనుగుణంగా చేసిన నిర్మాణాల కోసం హైదరాబాద్ మున్సిపల్ యాక్ట్ లోని సెక్షన్ 455/%ూ% నిబంధనలు ప్రకారం క్రమబద్ధీకరణ కోరుతూ సర్కిల్ కార్యాలయం పరిధిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించడానికి కమిషనర్ కు ఉన్న డెలిగేషన్ పవర్ ను జోనల్ కమిషనర్ కు అప్పగించినది కమిటీ ఆమోదం.(4) జీహెచ్ఎంసి చట్టం లోని సెక్షన్ 450,455/%ూ% ప్రకారం కమిషనర్ కు సంక్రమించిన మిగిలిన అధికారాలు కమిషనర్ వద్దనే ఉంటాయని కమిటీ ఆమోదం తెలిపింది.12. హెచ్ కే ఎం చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా ఇందిరమ్మ క్యాంటీన్ లో బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రవేశ పెట్టడానికి కమిటీ ఆమోదం. ఇందులో రూ 19/- బ్రేక్ ఫాస్ట్ ధరలో లబ్ధిదారుడు రూ. 5/- లు చెల్లించి మిగతా రూ. 14/- లు జీహెచ్ఎంసి గ్రాంట్ మంజూరు చేయుటకు కమిటీ ఆమోదం. దీనికి అవసరమైన 10 ఫీట్ల పొడవు, 40 ఫీట్ల వెడల్పు గల కంటైనర్లు, 10ఫీట్లు %శ% 20 ఫీట్లు గల 79 కంటైనర్లు, 11 పాత క్యాంటీన్ సెంటర్లకు, బాండింగ్ చేయుటకు వీటన్నింటి మొత్తం రూ. 11.43 కోట్లు ఖర్చు చేయుటకు కమిటీ ఆమోదం.బి). జులై మధ్య వారంలో రూ.3 కోట్లు, ఆగస్టు మొదటి వారంలో రూ.4 కోట్లు, ఆగస్టు చివరి వారంలో రూ.4.43 కోట్లు మొత్తం 11.43 కోట్ల రూపాయల కు కమిటీ ఆమోదం.సి) హెచ్.కె.ఎం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ వాటర్ కనెక్షన్, ఎలక్ట్రిసిటీ, డ్రైనేజీ కనెక్షన్ ఇవ్వాలని అభ్యర్థనకు కమిటీ ఆమోదం. డి) బ్రేక్ ఫాస్ట్ కాస్ట్ రూ.19/- కాగా, లబ్ధిదారుని వాటా రూ. 5/-, నెట్ గ్రాంట్ జీహెచ్ఎంసీ వాటా రూ.14/- ఏడాదికి మొత్తం ఖర్చు రూ.15.33 కోట్లు కమిటీ ఆమోదం.13. కూకట్ పల్లి జోన్ మూసాపేట్ సర్కిల్ డి-మార్ట్ సమీపంలో గల కే.బి.హెచ్.బి పేజ్ లో జీహెచ్ఎంసి కి చెందిన ప్లే గ్రౌండ్ లో రెండు పికిల్ బాల్ కోర్టులు, 1 వాలీబాల్ కోర్టు, 1 యోగా హాల్ ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ క్రింద ఆపరేషన్, నిర్వహణ క్రింద ప్రతి నెల ఆఫ్ సెట్ ప్రైస్ ఒక లక్ష చొప్పున ఏడాదికి ఇవ్వడానికి కమిటీ ఆమోదం.14. కూకట్ పల్లి జోన్ మూసాపేట్ సర్కిల్ బి.పి.హెచ్.బి కాలనీ లో గల మంజీరా పైప్ లైన్, 7వ దశలో కైలాస వాసం హిందూ శ్మశాన వాటిక ఆపరేషన్, నిర్వహణ కొరకు హెచ్ 1 బిడ్డార్ రాజేశ్వర రామరాజుకు ఇవ్వడానికి ఆమోదం. మరణించిన వ్యక్తికి జీహెచ్ఎంసి వాటా రూ.2000/ చెల్లించడానికి కమిటీ ఆమోదం.**టేబుల్ ఐటమ్స్:** 1. ప్రస్తుత 23 ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్వహణ కోసం 23 వ్యక్తిగత ప్యాకేజీలలో 5 సంవత్సరాల నిర్వహణ/లైసెన్స్ వ్యవధి కోసం టెండర్లను పిలవడానికి అనుమతి. 23 %ఖీూదీ%లకు సంవత్సరానికి రూ.1359 లక్షల ఏకీకృత అప్సెట్ ధరతో సంతృప్తికరమైన పనితీరుపై (5) సంవత్సరాల పొడిగింపు - కార్పొరేషన్ కు సిఫార్సు చేయబడింది అనుమతి అభ్యర్థించబడింది. 2. "కో-ఎ-మౌలాలి, దర్గా వద్ద రోడ్డు/ర్యాంప్ నిర్మాణం కోసం %జూజ% వ్యవస్థ కింద మిడ్వాండింగ్ స్టెప్స్ నుండి హిల్ టాప్, మౌలాలి, మల్కాజిగిరి సర్కిల్, (ఫేజ్.%××%) వరకు %జూజ% వ్యవస్థ కింద" పనులకు సవరించిన పరిపాలన అనుమతి రూ.27.50 కోట్లు, ఇది టెండర్ ప్రీమియం కోసం వచ్చిన పొదుపును సముచితంగా ఉపయోగించుకుని అసలు పరిపాలనా అనుమతి రూ.25.00 కోట్ల కంటే రూ.2.50 కోట్లు ఎక్కువ మరియు (బి) అదే ఏజెన్సీతో అదనపు వస్తువులను అమలు చేయడానికి ఆమోదం అంటే, ఎం/ఎస్ వైఆర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్పొరేషన్ కు సిఫార్సు చేయబడింది సవరించిన పరిపాలన అనుమతి/ఆమోదం.

# గుండగోని భరత్ గౌడ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం





సీతాఫలమండి, మేజర్ న్యూస్: గురుపౌర్ణమి సందర్భంగా బీజేపీ సికింద్రాబాద్ మమంకాళి జిల్లా అధ్యక్షులు గుండగోని భరత్ గౌడ్ ఆధ్వర్యంలో గురుపూజ్యోత్సవం కార్యక్రమం హిల్స్ కన్వెన్షన్, పద్మారావు నగర్, సికింద్రాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథజగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు పాల్గొని ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సెలర్ తిరుపతి రావును, భరత్ భూషన్ శంకరయ్య, డాక్టర్ సౌమ్య, వీరబాబు, వివిధ యూనివర్సిటీ ప్రొఫెసర్‌లు, ప్రిన్సిపాల్స్‌ను, టీచర్స్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు మాట్లాడుతూ మన జీవితంలో గురువుల పాత్ర చాలా గొప్పది. వారు మనకు విద్యను నేర్పించడమే కాకుండా మనల్ని మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దుతారు. వారు మనకు నైతిక విలువలను, సామాజిక బాధ్యతలను నేర్పుతారు. గురువులు మనకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి, మన లక్ష్యాలను సాధించడానికి సహాయపడతారు. తల్లి దండ్రుల తర్వాత ఆ దేవుడు గురువుకు స్థానం ఇచ్చారు అన్నారు. అదే విధంగా వైస్ ఛాన్సలర్ తిరుపతి రావు మాట్లాడుతూ.. ఈ రోజు ఈ స్థానంలో ఉన్నాను అంటే ఆ రోజుల్లో మా గురువులు నేర్పిన చదువు, కష్టపడే తత్వం, కృషి, పట్టుదల ఇలా అన్ని నేర్పించడం వల్లే అని, ప్రతి ఒక్కరు చదువుకొని ఆయా రంగాల్లో గొప్పగా రాణించాలి అని కోరారు. నరేంద్రమోడీ కూడా దేశానికి ఒక గురువు లాంటివాడని ఎన్నో సంస్కరణలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడని దేశాన్ని మంచి భవిష్యత్తు వైపు నడిపిస్తున్నాడని భరత్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు శ్యామసుందర్ గౌడ్, జిల్లా ప్రదాన కార్యదర్శి మేకల సారంగపాణి, పార్లమెంట్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్స్ సరళ, కొంతం దీపిక, చీర సుచిత్ర, సుప్రియ నవీన్ గౌడ్, గురు పౌర్ణమి అభియాన్ కన్వీనర్ కన్నురి క్రాంతి కుమార్ కుమార్, కో కన్వీనర్ నాగభూషణం, అసెంబ్లీ కన్వీనర్స్, శ్రీశైలం గౌడ్, రమేష్ రామ్, నాగేశ్వర్ రెడ్డి, విజయానంద్, సతీష్, వెంకటేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల భద్రతకు ఎవరు హామీ ?

## పిల్లల భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం ..బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పిల్లల భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదని ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేత ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ శ్రీ రామ్ నగర్ కాలనీ లోని మండల్ పార్షద్ ప్రాథమిక పాఠశాల చుట్టూ పరిసరాల రాత్రి వేళలో లైట్లు లేకపోవడంతో, పరిసరాలు శుభ్రం లేక ప్రతిరోజూ పాఠశాల ప్రాంగణంలోకి విష సర్పాలు వస్తుండడంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారన్న విషయం తెలుసుకొని ఆయన విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ పాఠశాల కాంపౌండ్ వాల్ చుట్టు రాత్రి వేళల్లో వెలుతురు ఉండేలా లైట్లు అమర్చి, స్నేక్ రిపేలెంట్ పౌడర్ లేదా కిరోసిన్ పోసి పాములు, ఇతర కీటకాలు రాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, శివ సాగర్, కళ్యాణ్, వెంకటేశ్వర రావు, మున్నీర్, రాజు, అరవింద్, మాధవరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నుండి 17 వరకు క్రెడాయ్ ప్రాపర్టీ షో



మాదాపూర్ మేజర్ న్యూస్ : క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో 2025 ఆగస్టు 15 నుండి 17 వరకు హైటెక్స్ లో నిర్వహించనున్నారు అని అధ్యక్షుడు జైదీప్ రెడ్డి తెలిపారు ఈసారి ఎంచుకోవాల్సింది మీరే అనే థీమ్ తో ప్రదర్శన నిర్వహిస్తుండగా 70కి పైగా క్రెడాయ్ సభ్య డెవలపర్లు పాల్గొనబోతున్నారని చెప్పారు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం బలంగా నిలవడం ద్వారా కొనుగోలుదారుల నమ్మకం మరింత పెరుగుతున్నదని తెలిపారు 2025 మే నెలలోనే నగరంలో రూ.4,300 కోట్ల విలువైన రిజిస్ట్రేషన్లు జరగడం ద్వారా 14 శాతం వృద్ధి నమోదైనట్లు పేర్కొన్నారు ఉద్యోగావకాశాల కేంద్రాల విస్తరణ పెట్టుబడులకు అనుకూల వాతావరణం అభివృద్ధి చెందిన మౌలిక సదుపాయాలు ఈ వృద్ధికి కారణమని వివరించారు 2030 నాటికి నగరంలో 200 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ అవసరం ఉంటుందని అంచనా వేస్తున్నట్టు తెలిపారు ఇది గ్లోబల్ సంస్థల నుంచి పెరుగుతున్న డిమాండ్ ను సూచిస్తుందని పేర్కొన్నారు ఐటీ ఫార్మా బయోటెక్ రక్షణ రంగాల పెట్టుబడులు పెరుగుతుండటం హైదరాబాద్ ను నిజమైన గ్లోబల్ సిటిగా మారుస్తోందని ఎన్నికైన అధ్యక్షుడు జగన్నాథ్ రావు అభిప్రాయపడ్డారు వ్యాపార మాంద్యాల సమయంలోనూ హైదరాబాద్ స్థైర్యం చూపిస్తుండటం అభినందనీయమని తెలిపారు ఉన్నత స్థాయి మౌలిక వసతులు చల్లని వాతావరణం ప్రతిభావంతులైన మానవ వనరుల లభ్యత వ్యాపారాలకు అనుకూల విధానాలు భద్రమైన జీవన వాతావరణం వంటి అంశాలు ఈ నగరానికి పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని అన్నారు కన్వీనర్ కుర్ర శ్రీనాథ్ మాట్లాడుతూ ఈ ప్రాపర్టీ షో కేవలం ప్రదర్శన మాత్రమే కాకుండా ఎంపిక నమ్మకం సమాజ బంధానికి ప్రతీక అని తెలిపారు సాధారణ అపార్ట్మెంట్ల నుంచి లగ్జరీ విల్లాలు నిర్మాణంలో ఉన్నవి నుంచి రెడీ టు మూవ్ ఇన్ ప్రాజెక్టుల వరకు ఎన్నో ఎంపికలు అందుబాటులో ఉంటాయని వివరించారు ఫ్యామిలీల కోసం కళా ప్రదర్శనలు సంగీత ప్రదర్శనలు ఫుడ్ స్టాల్స్ నిపుణుల సెషన్లు ఉండటంతో ఇది ఒక ఉత్సవంలా జరుగుతుందని పేర్కొన్నారు నగరంలోని టాప్ ప్రాజెక్టులు ఒకే చోట ఉండడం వల్ల ప్రతి వీకెండ్ సైట్ల కోసం తిరగాల్సిన అవసరం లేకుండా ఒకే చోట చూడవచ్చని తెలిపారు రెరా ఆమోదం పొందిన ప్రాజెక్టులకే ఈ ప్రదర్శనలో అవకాశం ఇస్తున్నారని చెప్పారు రియల్ ఎస్టేట్ పై ఉన్న అపోహలను తొలగించడం నిజమైన అవకాశాలను చూపించడం ఈ ప్రదర్శన ముఖ్య లక్ష్యమని తెలిపారు ప్రస్తుతానికి రిజర్వ్ బ్యాంక్ రెపో రేటు తగ్గించడం గృహ రుణాలపై భారం తగ్గించడంతో ఈ సమయంలో ప్రాపర్టీ కొనుగోలు చేయడం మంచి పెట్టుబడిగా నిలుస్తుందన్నారు హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్న స్మార్ట్ సిటీగా మౌలిక సదుపాయాలు టెక్నాలజీ రెండింటిలోనూ ముందంజ వేస్తోందని అన్నారు ఒక అడుగు ముందుకు వేసి ఈ ప్రాపర్టీ షో సందర్శించడం ద్వారా కలల ఇంటి ఎంపికకు మార్గం సులభమవుతుందని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బ్యాగులు పంపిణీ



కాప్రా, మేజర్ న్యూస్: విద్యార్థులు బాగా చదువు కోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు, ఎమ్మెల్యే, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి చేతులు మీదుగా నోట్ పుస్తకాలు, బ్యాగులు, స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ప్రధాన ఉపాధ్యాయులు శేషగిరిరావు, సొసైటీ సభ్యులు సత్యపల్, విశ్వనా థ్, భాస్కర్, లాజరస్, గ్రేసీ, రవి, అమిత్, స్థానిక నాయ కులు భాస్కర్, దయాకర్ రెడ్డి, ఉస్మాన్, పీరునాయక్, వెంకటేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# సినీగీతాల స్వరలహరి..ఆనందభైరవి!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : స్వరలహరి(అమెరికా), ఆనంద భైరవి సంయుక్త ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో సినీసంగీత విభావరి జరిగింది.ప్రపంచ సంగీత దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ వేడుకలో తెలుగు హిందీ సినీగీతాలను గాయనీ గాయకులు ఆలపించారు.నంగునూరి చంద్రశేఖర్,మాధవపెద్ది సురేష్ సినీసంగీత దర్శకుడు,మంచుకొండ ప్రకాశం,కే.పురుషోత్తంరెడ్డి,నేమాని పార్థసారథి, ఆదిత్య, డి.చక్రపాణి,వి.వెంకట్రావ్,సోమంచి వెంకటేశ్వర్లు –అతిథులుగా పాల్గొన్నారు. రామ్‌దుర్వాసులు –అమెరికా,శారదాసాయి,అపర్ణరామడుగు,కమలాగాయత్రి పాటలను మధురంగా ఆలపించారు.సంతోశ్,సతీశ్ కీబోర్డు, శ్రీనివాస్‌రెడ్డి శివరాంరెడ్డి రిథమ్‌ప్యాడ్స్,మోహన్ తబల, వికాస్ సౌండ్,సుధీర్ ఛాయాగ్రాహకుడు–సహకరించారు.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM VII ADDITIONAL METROPOLITAN MAGISTRATE COURT AT HAYATHNAGAR RANGA REDDY DISTRICT
OS.No.538 OF 2025

BETWEEN :
Smt Katta Hyma & 02 others ..PLAINTIFFS
A N D
The Tahsildar Abdullapurmet Mandal Ranga Reddy District. Telangana State & others ...DEFENDANTS
To
All Concerned

The plaintiffs above named had filed the Suit OS.NO.538 of 2025 for declaration to declare the Plaintiffs as the Legal Heirs and successors of the Deceased Late Katta Satyanarayana in respect of the suit schedule properties i.e. SCHEDULE A - all that the piece and parcel of Open land bearing Plot No.222 in Survey Nos.961 and 962 (part) admeasuring 240 Sq yards or 200.66 Sq metres situated at Koheda Village & Gram Panchayath Hayathnagar Revenue Mandal Ranga Reddy District, SCHEDULE B - Plot NO.47 admeasuring 200 Sq yards equivalent to 167.22 Sq metres in Survey No.741 situated at Pillalamarri Village Suryapet Mandal Nalgonda District, SCHEDULE C Plot No.44 admeasuring 166 SQ yards or equivalent to 138.79 Sq metres in Survey No.741 situated at Pillalamarri Village Suryapet Mandal Nalgonda District.

That the Hon'ble Court ordered service of summons through paper publication in the subject matter. Hence take notice that the above case is posted on 11.08 -2025 before the Hon'ble Additional Junior Civil Judge Cum VII Additional Metropolitan Magistrate at Hayathnagar Ranga Reddy District at 10:30 AM. If anybody has got any right, claim, or objections in the subject matter may appear before the above said Hon'ble court on the above date and time and submit their claims/written statement along with relevant documents.

BY ORDER OF THE COURT
GURUVULA SHASHIDHAR VASAVI
ADVOCATES
H.NO.8-3-315/18 Maruthinagar Srinagar Colony Hyderabad 500 045
Mobile No.98480 95939

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT : AT HAYATHNAGAR
O.S. No. 539of 2025

Between:
Smt. Syeda Nishat Fatima and others ...Plaintiffs
AND
All concerned ..Defendants
To,
All Concerned

Please take notice that, the Plaintiffshave filed the above SUIT for declaration to declare them as legal heirs of late ABIDA BAQURIE @ ABIDA BAQURI W/O LATE SYED SAJID ALI RAZVIwho died on 07-12-2018in respect of suit schedule property and the same has been posted on 07-08-2025. If any person(s) having any objection or claims, they may appear on 07-08-2025at10:30 AM before the Hon'ble Court, either in person or through advocate, otherwise the matter will be decided basing the documents available on record.

SCHEDULE PROPERTY

All that the piece and parcel of the land bearing plot No. 159 in Lakshmi Enclave -II, admeasuring 200 Sq. Yds or 167.23 Sq.Mtrs in Sy. No. 58 and 60, Situated at Gunthapally Village,, Hayathnagar Mandal (Presently Abdullapurmet Mandal), Ranga Reddy District, and bounded by : North : Plot No. 158 South : Plot No. 160 East : Plot No. 156 West: 33' Wide Road

\\ By order of the court \\
M/s. K. Surender Reddy, Advocates
Plot No. 31, Sushma Sai Nagar,
Vanathalipuram, Hyderabad - 70
Cell : 9948092567

# పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి

## కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: విధి నిర్వహ ణలో నిమగ్నమైన పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ సూచించారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో గురువారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కు చెందిన పారిశుధ్య మగ కార్మికు లకు పీపీఈ కిట్, వ్యక్తిగత ఆరోగ్య భద్రత కిట్లను కార్పొరేటర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ..పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటే, సమాజం మరింత ఆరోగ్య వంతంగా ఉంటుందన్నారు. కరోనా మహ మ్మారి విజృంభించిన సమయంలో పారిశు ద్ధ్య కార్మికులు వారి ప్రాణాలను ఫణంగా పెట్టి, ప్రజలకు ఎనలేని సేవలు అందించారని తెలిపారు. వారి సేవలకు గుర్తింపుగా వారిని గౌరవించుకోటం మనందరి బాధ్యత అన్నా రు. ఎన్జీఓస్ ఆధ్వర్యంలో, డివిజన్ లోని పారిశుధ్య సిబ్బందికి, అనేక సార్లు నేత్ర,దంత పరీక్షలు,వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు సంబంధించి ఉచిత వైద్య శిబిరాలు నిర్వ హించామని ఆయన చెప్పారు. ఇటువంటి సేవా కార్యక్రమాల ద్వారా కార్మికులకు అండ గా ఉన్నామన్న భరోసా కల్పించిన వారవుతా మన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఎటువంటి సహాయం కావాలన్నా తాను ఎల్లవేళలా ముందుంటానని కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజి గిరి సర్కిల్ ఉపవైద్యాధికారిణి డాక్టర్ కె. మం జుల, శానిటరీ సూపర్ వైజర్ చింత శ్రీనివా స్, జవాన్ యాదగిరి, రాములు,శేఖరయ్య, ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు బాబు, సత్య నారాయణ, సంపత్ రావు, కిషోర్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు

# ఆలయాల పురోభివృద్ధికి ఎల్లవేళలా సహకారం: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## హనుమాన్ దేవాలయానికి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి రూ 5 లక్షల విరాళం అందజేత



మల్కాజిగిరి, జూలై 10, (ప్రజాదర్బార్): మల్కాజిగిరిలోని ఆలయాల పురోభివృద్ధికి ఎల్లవేళలా తన వంతు సహకారం ఉంటుం దని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ సమీపంలోని నూతనంగా నిర్మించిన శ్రీ హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఆలయ పురోభివృద్ధికి తనవంతుగా రూ 5 లక్షల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి కడలి వెంకన్న, కమిటీ సభ్యులు చింతల మల్లేష్ గౌడ్, ఎన్.వీరేశం యాదవ్, మండలి రాధాకృష్ణ యాదవ్, విజ య్, జీడి. బాలచందర్ గౌడ్, మాజీ కార్పొరే టర్ ఎన్.జగదీష్ గౌడ్, బద్దం పరుశురాంరెడ్డి, జేపీసీ వెంకన్న, మురుగేష్, మండలి చిన్న యాదవ్, భాగ్యానంద్, హేమంత్ పటేల్, శ్రీనివాస్ గౌడ్, వంశీ, ఆలయ కమిటీ సభ్యు లు, భక్తులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ షిరిడి సాయినాథ ఆలయం 28వ వార్షికోత్సవం

## ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ ఈటల రాజేందర్





కూకట్ పల్లి మేజర్ న్యూస్: కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లోని శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవస్థాన శ్రీ షిరిడి సాయినాద మందిరం 28వ వార్షికోత్సవం ఆషాఢ మాస గురు పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ కి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనాలతో ఆశీర్వదించి ఘనంగా సత్కరించారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ శ్రీ షిరిడి సాయినాథుడు విశ్వాసం, సహనం, సేవ అనే మూడు మూల్యాలతో సమాజానికి మార్గదర్శకుడిగా నిలుస్తున్నారు. గురు పౌర్ణమి రోజు గురువుల పట్ల కృతజ్ఞతలు తెలియజేసే పవిత్ర దినంగా భక్తి, ఆధ్యాత్మికత కలగలిసేలా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు కార్యకర్తలు,ప్రముకులు, సాయి బాబ భక్తులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఎంతో వైభవంగా నిర్వహించారు.

## గురువులను పూజించడం ద్వారా ఆధ్యాత్మిక అభివృద్ధి, జ్ఞాన ప్రాప్తి లభిస్తుంది : చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : గురు పౌర్ణమి ఈ పవిత్ర దినాన గురువులను పూజించడం ద్వారా ఆధ్యాత్మిక అభివృద్ధి, జ్ఞాన ప్రాప్తి లభిస్తుందని చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి అన్నారు. గురువారం గురు పౌర్ణమి సందర్భంగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి లోని బౌద్ధ నగర్ లో శ్రీ సాయి బాబా ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే వెన్నెల గడ్డ చెరువు వద్ద శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో గురుపాదక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఆయురారో గ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# కృష్ణకాంత్ పార్కు సమీపంలోని బాబా ఆలయంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

## హాజరైన మహారాష్ట్ర గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్ డివిజన్ కృష్ణకాంత్ పార్కు సమీపంలోని జవహర్‌నగర్ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఉదయం బాబాకు పాలాభిషేకం, సాయి వ్రతం, లక్ష్మి గణపతి హోమం, మధ్యాహ్నం హారతి, అన్నదానం, సాయంత్రం పల్లకీ సేవ కార్యక్రమాలను నిర్వాహకులు అత్యంత వైభవోపేతంగా చేపట్టారు. మహారాష్ట్ర గవర్నర్ సీహెచ్.విద్యాసాగర్‌రావు ఈ కార్యక్రమాలకు హాజరై బాబా దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా స్థానిక కార్పొరేటర్ దేదీప్య విజయ్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ వేడుకల్లో ఆలయ షిరిడీ సాయి ద్వారకామాయి ట్రస్ట్ సభ్యులు, సెక్రటరీ బాల ప్రకాష్, గోలి మల్లారెడ్డి, బరిగెల జ్ఞానేశ్వర్, రాజమ్మ, లక్ష్మి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో నిలిచి పోయిన నాయకుడు మాగంటి గోపీనాథ్




రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ప్రజా సేవనే పరమావదిగా భావించి గత 15 యేండ్లుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటు వారి గుండెల్లో మాగంటి గోపీనాథ్ చిరస్థాయిగా నిలిచిపోయారు అని ఆ పార్టీ హెచ్ఎఫ్‌నగర్ బస్తీ అధ్యక్ష్యులు అబ్దుల్ ఘని పేర్కొన్నారు . ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ ఒక్క మారు టీడీపి అలాగే రెండు సార్లు కారు గుర్తుపై ఎమ్మెల్యే గా గెలుపొందిన నాటి నుండి నియోజకవర్గం అభివృద్ధితో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తు మాగంటి గోపీనాథ్ ప్రజల మనస్సులో సముచిత స్థానం పొందారు. ఆయన ఆశయాలను నెరవేర్చడానికి రానున్న ఎన్నికల్లో తప్పకుండా బీఆర్ఎస్ పార్టీ నుండి ఆ మహా నాయకుని సతీమణి సునిత విజయం సాధిస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు.

# గురుపూర్ణిమ వేడుకల్లో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ ఫేస్ 2 లో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా జరిగిన వేడుకల్లో సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానమార్గంలో ముందుకు నడిపించే జ్ఞాన దాతలైన గురువులకు నమస్సులతో గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని అన్నారు. సనాతన భారతీయ సంప్రదాయంలో గురువుకు విశేషమైన స్థానం ఉంది. ఏ తరహా విద్యను నేర్పే గురువైనా పూజనీయుడే! తల్లిదండ్రుల తర్వాత అంతటి సమున్నతమైన స్థితి గురువులది. ఆచరించి చూపి విద్యార్థులకు ఆలంబనగా నిలిచేది ఆచార్యుడు. శ్రద్ధాసక్తులతో, భక్తి విశ్వాసాలతో గురువు నుంచి జ్ఞానాన్ని అందుకునే విద్యార్థికి భవిష్యత్తు బంగారు మయమవుతుంది అని మనుస్మృతి ప్రస్తావించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సుప్రజ ప్రవీణ్, మిరియాల రాఘవరావు, ఉరిటి వెంకట్రావు, శ్రీనివాస్ నాయక్, రాజయ్య , సందీప్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యంతో పాటు సంస్కృతిని సైతం కాపాడుకోవడం ముఖ్యం : గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రస్తుత సమాజంలో సాహిత్యంతో పాటు సంస్కృతిని కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. గురువారం వ్యాస పూర్ణిమ సందర్భంగా వర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరస్వతి లిటరరీ ఫెస్ట్ కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు మన కుటుంబ సభ్యులు అనే భావనకు అనుగుణంగా వసుధైక కుటుంబం అనే మాటను వెయ్యేళ్ళ క్రితమే అందించారని పేర్కొన్నారు. టెక్నాలజీ పేరుతో ఎంత వేగంగా వెళ్లినా మూలాలు మరిచిపోకుండా ఉంటేనే సరైన ఫలితాలు ఉంటాయన్నారు. భారతీయ సంస్కృతి అందించిన సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగిస్తూనే అభివృద్ధిలో ముందుకు సాగాలని, గ్లోబల్ విలేజ్ అనే భావనకు వసుధైక కుటుంబం అనే మాట ఆధారం అన్నారు. ఈ సందర్భంగా వర్మ ఫౌండేషన్ చైర్మన్ వర్మ మాట్లాడుతూ ఈ ఫెస్టివల్ కేవలం పుస్తకాలకే పరిమితం కాదని, భావవ్యక్తీకరణకు, రచనలకు, సంభాషణలకు ఇదొక వేదికలా ఉపయోగపడుతుందని అన్నారు. రెండు రోజుల పాటు ఈ వేడుక జరుగుతుందని ఆయన తెలిపారు. వివిధ కళాత్మక ప్రదర్శనలతో భారతీయ చారిత్రక గొప్పదనాన్ని విద్యార్థులకు చేరవేసే ఆలోచనతో గత కొన్ని సంవత్సరాలుగా పలు రాష్ట్రాల్లో సరస్వతి లిటరరీ ఫెస్ట్ లను నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ ఫెస్ట్ లో భాగంగా తొలి రోజు 21వ శతాబ్దంలో భారతీయ జ్ఞాన వ్యవస్థల ప్రాధాన్యత, వినోద రంగంలో కథలు చెప్పడం, డిజిటల్ యుగంలో కథలు, స్థిరత్వం సాహిత్యం అంశాలపై డిబేట్, పంచతంత్ర కథలు చెప్పడం నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర భాషా మరియు సాంస్కృతిక శాఖ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సయింట్ వ్యవస్థాపకులు డాక్టర్ బి.వి.ఆర్ మోహన్ రెడ్డి, అమరవాణి, జిజ్ఞాస ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహంకాళి దేవాలయం అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలి : పరమేశ్వర్ రెడ్డి

కాప్రా, మేజర్ న్యూస్: నాచారం మహంకాళి దేవాలయం అభివృద్ధికి నూతన కమిటీ నాయకులు కృషి చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమే శ్వర్ రెడ్డి సూచించారు. ఎండోమెంట్ వారి నేతృత్వం లో కొనసాగుతున్న మహం కాళి సహిత మహాకాళేశ్వర స్వామి దేవాలయానికి ఎన్నుకున్న నూతన కమిటీ సభ్యులు గురువారం మర్యాద పూర్వకంగా కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారిని శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దేవాలయ అభివృద్ధికి పాలక కమిటీ కృషి చేయాలని వారికి తన వంతు సహకారం అందజేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా నిధుల మంజూరుకు తాను తోడ్పడుతానని తెలిపారు. మహంకాళి బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని సూచించారు. నూతన కమిటీ సభ్యులు భక్తుల అభీష్టం మేరకు పని చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని మందముల పరమేశ్వర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ మెతుకు శ్రీనివాస్ రెడ్డి, ధర్మకర్తలు నెమలికొండ సునీల్ రెడ్డి, టి హెచ్ బాలరాజు, ఈ.కృష్ణ యాదవ్,



టి.ఉమ,తేనీరు రాకేష్, నర్సింగరావు, శ్రీమం తు గౌడ్, ఈఓ వెంకన్న, నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్, సీనియ ర్ కాంగ్రెస్ నాయకుడు ప్రకాష్ రెడ్డి, కోఆర్డినేటర్ చెన్నారెడ్డి, రఘు పతి రెడ్డి, మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, నూతల కంటి రాజు, మహేష్ యాదవ్, క్రాంతికుమార్, లీల, భారత మ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో అసైన్మెంట్ క్యాంపు, దివ్యాంగులకు అవసరమైన పరికరాలు అందిస్తాం..



సీతాఫలమండి, మేజర్ న్యూస్: దివ్యాంగులు సహాయ పరికరాలు ఉచితంగా పొందేందుకు ఈ నెల 11వ తేదీన నామాలగుండు బీఎస్ఆర్ గార్డెన్‌లో తలపెట్టిన అసైన్మెంట్ క్యాంపును దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్ తెలిపారు. బుధవారం సాయంత్రం నామాలగుండులో బీజేపీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కొల్లి నాగేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దివ్యాంగుల గుర్తించి వారికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఇప్పటికే సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పదకొండు కోట్లు రూపాయలు వెచ్చించి దివ్యాంగులకు వివిధ కరాల పరికరాలను అందజేశారన్నారు. ఇప్పుడు అర్హులైన దివ్యాంగులను గుర్తించి వారికి పరికరాలను అందజేయటానికి ఈ నెల 11వ తేదీన నామాలగుండు బీఎస్ఆర్ గార్డెన్‌లో అసైన్మెంట్ క్యాంపును తలపెట్టామని, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడుగంటల వరకు ఈ శిబిరం ఉంటుందని తెలిపారు. చేతికర్రలు, వాకర్లు, మూడుకాళ్ల చేతిబండ్లు, చంక కర్రలు, వీల్‌చైర్లు, చెవికి ధరించే యంత్రాలు, కృత్రిమ దంతాలు, కృత్రిమ కాళ్లు, చేతులు, మొబైల్ ఫోన్లు (బ్లైండ్స్) తదితర పరికరాలను అందజేస్తామని తెలిపారు. దరఖాస్తులు చేసుకునే వారు సదరం సర్టిఫికెట్, యూడిఐడి కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మూడు పాస్‌పోర్టు సైజు ఫోటోలు దరఖాస్తుతో పాటు అందజేయాలని తెలిపారు. అర్హులైన దివ్యాంగులకు 90 రోజుల్లో పరికరాలను అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, కన్వీనర్ కందాడి నాగేశ్వర రెడ్డి, నాయకులు కనకట్ల హరి, ఆకారం రమేష్, నరేష్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞానమనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును పంచే మార్గదర్శకుడు గురువు

## స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కె. సంజయ్‌కుమార్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్:అజ్ఞానమనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును పంచే మార్గదర్శకుడు గురువు అని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్ తెలిపారు. గురుపూర్ణిమ పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంజయ్‌కుమార్ వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్లలోని పలు సాయిబాబా ఆలయాలను సందర్శించి బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల నిర్వాహకులు సంజయ్‌ను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు పూర్ణిమ హిందూ ధర్మంలో అత్యంత పవిత్రమైన పర్వదినంగా పరిగణించబడుతుందన్నారు. జ్ఞాన దాతలైన గురువులకు మనఃపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసే ప్రత్యేక సందర్భమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే పరబ్రహ్మ స్వరూపులు గురువులు శిష్యుల అభివృద్ధిని తమ అభివృద్ధిగా భావించే గురువులందరికి ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ సాయిబాబా దేవాలయం చైర్మన్ ముదువు సందీప్‌రెడ్డి, శ్రీ శ్రీనివాసపురం సాయిబాబా దేవాలయం చైర్మన్ లక్ష్మీనారాయణ, ప్రశాంత్‌నగర్ సాయిబాబా



దేవాలయం జాయింట్ సెక్రటరీ వేణుగోపాల్‌రావు, ఆలయాల కమిటీ సభ్యులు, కాలనీల వాసులు పాల్గొన్నారు.

# గురువర్యుల సేవలు ఆధ్యాత్మిక మార్గదర్శనం

## బిఎన్‌రె డ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:గురువర్యులు సేవలు ఆధ్యాత్మిక మార్గ దర్శనం అని ప్రజలకు ఎంతో స్ఫూర్తి దాయకమని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధి బాలాజీనగర్‌లోని సాయిబాబా ఆలయంలో జరిగిన గురుపూర్ణిమ వేడుకలలో అరవింద్‌రెడ్డి పాల్గొని బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సంస్కృతి పరంగా గురుపూర్ణమకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తు చేస్తు ప్రతి ఒక్కరు తమ గురువులను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అరవింద్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ ముదువు సందీప్‌రెడ్డి, ఆలయ కమిటి సభ్యులు, నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



గురు పౌర్ణమి సందర్భంగా గురువారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖైరతాబాద్ డివిజన్ గజ్జలమ్మ దేవాలయం ఖైరతాబాద్ లో జీ.జే. రాజా ఏర్పాటుచేసిన ఆరెకటిక కుల గురువు శ్రీధర్మ వ్యాధుల వారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి. విజయ రెడ్డి తదితరులు. మేజర్ న్యూస్/ హైదరాబాద్



శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థాన హుండీలు దేవాదాయ శాఖ అధికారి పర్యవేక్షణలో, ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అర్చక, సిబ్బంది మరియు హాజరైన భక్తుల సమక్షంలో నేడు అనగా 11 శుక్రవారము రోజున లెక్కించుటకు సమయం నిర్ణయించడమైనదని ఆలయ ఈవో ఎన్ లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# గురుపౌర్ణమి సందర్భంగా సాయిబాబాని దర్శించుకున్న సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గురుపౌర్ణమి సందర్భంగా దత్తాత్రేయ కాలనీ, ఎన్ టి ఆర్ నగర్ , ఛత్రపతి శివాజీ నగర్ లో గల సాయిబాబ ఆలయాల్లో పూజ కార్యక్రమాల్లో పాల్గొని తదనంతరం స్వామివారి అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలని వాసులు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కిడ్నీలు పాడవుతున్నాయి




ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతులు,టాయిలెట్స్ లేక బాలికలు మంచినీళ్లు తాగడం లేదని దాని తో వారికి కిడ్నీలు పాడవుతున్నాయని,బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఇబ్రం శేఖర్ మండిపడ్డారు. గురువారం బిఎస్పి కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మూత్రశాల లేకపోవడం సిగ్గుచేటు అన్నారు.ఈ మధ్య పేపర్లలో వస్తున్న కథనాలే దీనికి నిదర్శనం అన్నారు. గత ఆరు నెలల నుంచి ఉస్మానియా ఆసుపత్రికి పలువురు విద్యార్థులు వైద్యం కోసం రాగా వారిలో 109 మంది విద్యార్థులకు కిడ్నీ వ్యాధులు ఉన్నట్లు వైద్యులుగుర్తించారు. ఈ వార్తను ప్రముఖ వార్త పేపర్లు ప్రచురించాయి. దీనికి గల కారణాలు వైద్యులు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినులే ఈ వ్యాధి బారిన పడుతున్నారని దానికి గల కారణం వారు సరిపడ నీళ్లు తాగకపోవడమేనని వైద్యులు పేర్కొన్నారు. బాలికలు ఎందుకు నీళ్లు తాగడం లేదని అడిగితే ఆ పాఠశాలల్లో మూత్రశాలలు లేకపోవడమే కారణమని,మంచినీరు తాగితే మూత్ర విసర్జన చేయవలసి వస్తుందని బాలికలు నీళ్లు తాగడం లేదని దానివల్లే కిడ్నీలు దెబ్బతింటున్నాయని డాక్టర్లు పేర్కొనడం దారుణమైన విషయమని శేఖర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ విద్యా రాష్ట్రం ఏ దుస్థితి లో ఉందో అర్థమవుతుందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో బహుజనులే విద్యను అభ్యసిస్తారని వారే ఎక్కువగా ఈ వ్యాధికి గురవుతున్నారని బహుజనులు అంటే ఈ ప్రభుత్వాలకు, ప్రతిపక్ష పార్టీలకు ఎందుకు అంత చులకన భావనని ద్వజమెత్తారు. ప్రభుత్వాలు పథకాలకు విడుదల చేసే బడ్జెట్ ను ఆపైన ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మూత్రశాలలు, వసతులు కల్పించి బహుజన విద్యార్థులను కాపాడాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రతిపక్ష నేతలు కెసిఆర్, కేటీఆర్, బండి సంజయ్, రామచంద్రరావు,సిపిఐ సిపిఎం పార్టీల ప్రతినిధులు దీన్ని గుర్తించి, బహుజన పిల్లలను కాపాడాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా బహుజన సమాజ్ పార్టీ తీవ్రమైన చర్యలు చేపడుతుందని అయిన ఆయన హెచ్చరించారు. అలాగే గురు పౌర్ణమి సందర్భంగా జ్యోతిరావు పూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,కన్షీరాం విగ్రహాలకి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.

# సరికొత్త ఎక్స్ యువి సిరీస్



అమీర్ పేట,మేజర్ న్యూస్:ప్రముఖ ఎస్ యు వి తయారీదారు అయిన మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ 8.94 లక్షల ఆకర్షణీయమైన ధరతో ప్రారంభమయ్యే ఉత్తేజకరమైన కొత్త ఎక్స్ యు వి, 3ఎక్స్ఓ, ఆర్ఇవిఎక్స్ సిరీస్‌ను ఆవిష్కరించింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఇటీవల ఒక సంవత్సరం లోపు లక్షకు పైగా అమ్మకాలతో ఆకట్టుకునే మైలురాయిని సాధించింది,ఇది మహీంద్రా యొక్క ఈ మైలురాయిని చేరుకోవడానికి అత్యంత వేగవంతమైన ఎస్ యు వి గా నిలిచిందన్నారు.ఆర్ఇవిఎక్స్ సిరీస్ ఎక్స్ యు వి, 3ఎక్స్ఓ,పోర్ట్‌ఫోలియోను మరింత మెరుగుపరుస్తుంది,ప్రీమియం ఫీచర్లు,విలక్షణమైన స్టైలింగ్ మరియు సెగ్మెంట్‌లో అత్యుత్తమ పనితీరు, కస్టమర్ ఆకాంక్షలకు అనుగుణంగా ఉంటుందన్నారు.ఆర్ ఇ వి ఎక్స్ ( ఎంఓ) ఎక్స్ షోరూమ్ ధర 9.44 లక్షలు గా ఉందన్నారు.ఆర్ ఇ వి ఎక్స్ ఎం ఎక్స్ షోరూమ్ ధర8.94 లక్షలు గా ఉందన్నారు. ఆర్ ఇ వి ఎక్స్ ఏ ఎక్స్ షోరూమ్ ధర 11.79 లక్షల నుండి ప్రారంభమవుతుందన్నారు.ఆర్ ఇ వి ఎక్స్ సిరీస్ యొక్క మూడు వేరియంట్‌లు ఐదు ఆకర్షణీయమైన రంగులలో అందుబాటులో ఉన్నాయన్నారు.గెలాక్సీ గ్రే, టాంగో రెడ్,నెబ్యులా బ్లూ,ఎవరెస్ట్ వైట్ మరియు స్టీల్త్ బ్లాక్ అని అన్నారు.

# నేటి యువతను సన్మార్గంలో నడిపించడమే ఆడల్సెంట్ హెల్త్ అకాడమీ లక్ష్యం




సోమాజిగూడ /మేజర్ న్యూస్ : నేటి ఆధునిక జీవనంలో అడల్సెంట్ రేటు పెరుగుతుందని, 9 నుండి 18ఏళ్ళ యుక్త వయసు పిల్లలు మానసిక, శారీరక, డిజిటల్ డిప్రెషన్లో బాధపడుతున్నారని, వారికి సన్మార్గంలో నడిపించేలా చేయడమే అడల్సెంట్ హెల్త్ అకాడమీ తెలంగాణా లక్ష్యమని అకాడమీ జాతీయ చైర్మన్ డాక్టర్ హిమబిందు సింగ్, ఆర్గనైజింగ్ చైర్ పర్సన్ డాక్టర్ కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎస్. నౌనిహాల్ సింగ్ పేర్కొన్నారు. గురువారం శ్రీనగర్ కాలనీలోని తన్వీర్ హాస్పిటల్ లో ఈనెల 12, 13 తేదీలలో లక్డీకపూల్ లోని అడోబ్ హొటల్ లో నిర్వహించనున్న సెంట్రల్ జోన్ అడల్సెంట్ కాన్ఫరెన్స్ కు సంబంధించిన బ్రోచర్ ని అకాడమీ ఆర్గనైజింగ్ ట్రెజరర్ డాక్టర్ ఎన్.రవికుమార్, సెక్రటరీ డాక్టర్ ఎన్ఎల్ శ్రీధర్ తో కలిసి ఆవిష్కరించారు. అడల్సెంట్ దేశంలో 25శాతం యువత యుక్తవయసులో ఉన్నారని. వారి సమస్యలను పరిష్కరిస్తూ, యుక్తవయసులో కలిగే పలు రకాల రుగ్మతలను తొలగిస్తూ వారికి దిశా నిర్దేశం చేస్తే దేశాభివృద్ధికి తోడ్పాటు అందించిన వారమవుతామన్నారు. ఈ కాన్ఫరెన్స్ సెంట్రల్ జోన్ కు సంబంధించిన రాష్ట్రాలలోని సుమారు 250మంది చిన్నపిల్లల డాక్టర్లు హాజరవుతారని, 70 అంశాల మీద చర్చలు జరుగుతామని చెప్పారు. దేశంలోని ఐదు అడల్సెంట్ జోన్స్ ప్రతి నెల 18వతేదీ యూత్ వెల్నెస్ డేగా పేర్కొంటూ ఆమోదం తెలుపుతున్నట్లు తెలిపారు.

# తమ్ముడి కలను సాకారం చేస్తాను




జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై మాగంటి వజ్రనాథ్ స్పందన జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ గారి అకాల మరణం అనంతరం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో ఆయన సోదరుడు మాగంటి వజ్రనాథ్ టిఆర్ఎస్ తరఫున పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ కు కంచుకోట. నా తమ్ముడు మాగంటి గోపీనాథ్ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి జెండా ఎగరవేశారు. ఇప్పుడు ఆయన మరణంతో ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. కానీ ప్రజల ఆకాంక్ష మేరకు మా కుటుంబం తరఫున నేనే ముందుకు రావాలని నిర్ణయించుకున్నాను" అని వజ్రనాథ్ చెప్పారు. అధిష్టానం మా కుటుంబానికి టికెట్ కేటాయిస్తే, జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో గెలిచి, తమ్ముడి కలను సాకారం చేస్తాను"అని స్పష్టం చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై సమీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. "ప్రతి ఓటరు ఇంటి దాకా నేను వెళ్లగలుగుతాను. మైనారిటీలు, హిందూ, క్రైస్తవులు, మహిళలు %-% అందరికీ మా కుటుంబంతో అనుబంధం ఉంది. మా తమ్ముడి ఫోటోలను ఇంకా ఇంట్లో పెట్టి చూసుకుంటున్నారు. ఇది మా కుటుంబానికి ప్రజల మద్దతుకు నిదర్శనం" అని భావోద్వేగంగా చెప్పారు. మూడుసార్లు గెలిచిన మాగంటి గోపీనాథ్ వెనుక నేను నడిచాను. ఇప్పుడు ఆయన స్థానం నన్ను పిలుస్తోందని చెప్పిన వజ్రనాథ్, బీఆర్ఎస్ అధిష్టానం తనను అభ్యర్థిగా ప్రకటిస్తే, పార్టీ గౌరవాన్ని నిలబెట్టేందుకు పూర్తిగా సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

# గురువులను సన్మానించిన డాక్టర్ దాసి నాగరాజు





కొంపల్లి, మేజర్ న్యూస్ః గురువారం గురుపూర్ణిమ పర్వదినం పురస్కరించుకుని నిజాంపేట్‌లోని గురువులను బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు సన్మానించారు. నిజాంపేట్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, రాయల్ టాలెంట్ పాఠశాలల టీచర్లను నాగరాజు శాలువాలతో ఘనంగా సత్కరించి గురుపూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురుబ్రహ్మ, గురు విష్ణు, గురుదేవో మహేశ్వర.. గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేన్నమః, సృష్టి స్థితి లయ కర్తలగు బ్రహ్మ విష్ణు మహేశ్వరుల స్థానం గురువుకు ఇచ్చారని, అంటే గురుస్థానం మనం అర్థం చేసుకోవాలన్నారు. గుకార స్త్వందికారోస్తు రుకార స్తన్నిరోదక: అంధకార నిరోధత్వం గురు రిత్స బిదీయతే! మనిషిలోని అజ్ఞానం అనే అంధకారాన్ని తీసివేసి విజ్ఞానం అనే వెలుగును నింపేదే గురు స్థానం అని.. మహాభారత రచయిత వేదవ్యాసుని యొక్క జయంతి ఈరోజున గౌతమ బుద్ధుడు ప్రపంచానికి.. మొట్టమొదటిగా వారి యొక్క ప్రవచనాలను అందించిన రోజు ఈ రోజు అని పేర్కొన్నారు. శ్రావణ మాసంలో మొట్టమొదట పౌర్ణమి ఈరోజు! కావున స్నేహితులు, శ్రేయోభిలాషులు, బీజేపీ కుటుంబ సభ్యులు అందరికీ నాగరాజు హృదయపూర్వక గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్ఎస్ డి గ్రామర్ హైస్కూల్లో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు




కూకట్ పల్లి మేజర్ న్యూస్, గురు పౌర్ణమి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ ఎస్ ఎస్ డి గ్రామర్ హైస్కూల్లో గురు పౌర్ణమి వేడుకలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంటెస్టెడ్ కార్పొరేటర్ సురభి రవీందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ హాజరై పదిమంది గురువులకు పాదపూజ చేసి శాలువాతో సత్కరించారు. అలాగే పలువురు ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు, కో కన్వీనర్ మణి భూషణ్ , లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 బి ఎక్స్ గవర్నర్ దుర్గావాణి సురభి , రంగారెడ్డి అర్బన్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ, సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ మెంబర్ చెన్నమనేని స్రవంతి , ఎల్ నరేందర్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు , బుచ్చిరెడ్డి, సెక్రటరీ విజిత్ వర్మ , నర్సింగ్ యాదవ్, వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అవోపా రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. బాచుపల్లి లోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు శంకరుని సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అవోపా కమిటీ సభ్యులు శంకర్ ను సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా రాష్ట్ర మహిళా విభాగం కమిటీ ఆధ్వర్యంలో బాచుపల్లి లోని డిజైర్ సొసైటీ వారి అనాధ ఆశ్రమంలో సుమారు 100 మంది పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన శంకర్ కు పిల్లలు అనాధ ఆశ్రమ నిర్వాహకులు, అవోపా మహిళా కమిటీ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . కార్యక్రమంలో అవోపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కట్ట రవికుమార్ ,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వందనపు శిల్ప , జోన్ సెక్రెటరీ రఘువంశి మేడ్చల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు పెండ్యాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి సురేష్, కోశాధికారి సతీష్ సభ్యులు పవన్, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పింక్స్ అండ్ బ్లూస్ ప్రారంభించిన పోనీ సెలూన్స్ కన్వర్షన్

## - స్థానిక సలూన్ల కోసం మార్గదర్శకమైన కార్యక్రమం




హైదరాబాద్, మేజర్ న్యూస్ : దేశీయ బ్యూటీ మరియు వెల్‌నెస్ రంగంలో అగ్రగామిగా పేరొందిన పింక్స్ అండ్ బ్లూస్, తన విప్లవాత్మకమైన "పోనీ సలూన్స్ కన్వర్షన్" కార్యక్రమాన్ని గర్వంగా ప్రారంభించింది. చిన్నస్థాయి, బ్రాండ్ లేని సలూన్లను శక్తివంతంగా తయారుచేయడం, మరియు నాయీ బ్రాహ్మణుల వారసత్వాన్ని కాపాడడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. 20 సంవత్సరాల క్రితం శ్రీమతి సీతాదేవి గారి చేత స్థాపించబడిన పింక్స్ అండ్ బ్లూస్, ఒకే బ్రాండ్ కింద ప్రొఫెషనల్, హైజెనిక్, నాణ్యమైన సేవలను అందించి, బ్యూటీ %ఁ% వెల్‌నెస్ అనుభవాన్ని నూతనంగా నిర్వచించాలనే స్పష్టమైన లక్ష్యంతో ప్రారంభమైంది. కాలక్రమంలో, ఇది విశ్వాసానికి, నాణ్యతకు ప్రతీకగా మారింది, కస్టమర్–ఫస్ట్ (వినియోగదారుడే ప్రధానం) సిద్ధాంతాన్ని కొనసాగిస్తూ ముందుకు సాగుతోంది.

ఈ దృక్పథానికి అనుగుణంగా, సాధారణ ప్రజలకు శుభ్రమైన మరియు ప్రొఫెషనల్ వాతావరణంలో ఖర్చుకితగ్గిన, నాణ్యమైన గ్రూమింగ్ సేవలను అందించేందుకు పోనీ సలూన్స్ అనే యూనిట్‌ను ప్రారంభించారు. ఇప్పుడు, సీతాదేవి మేడం మరో దూరదృష్టి నిర్ణయంగా, పోటీతో కూడిన మార్కెట్లో నిలబడడంలో ఇబ్బంది పడుతున్న చిన్న స్థాయి, బ్రాండ్ లేని సలూన్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పోనీ సలూన్స్ కన్వర్షన్ ప్రోగ్రాం ను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, నాయీ బ్రాహ్మణుల సలూన్ కమ్యూనిటీను సహకరించడం మరియు బలోపేతం చేయడం. మార్కెట్‌లో పెరుగుతున్న పోటీ, బ్రాండ్ గుర్తింపులేకపోవడం వంటివి చాలామంది సలూన్లను ఎదుర్కొంటున్న సమస్యలు. ఈ కన్వర్షన్ మోడల్ ద్వారా వారు పోనీ సలూన్స్ బ్రాండ్ కింద తమ వ్యాపారాలను అప్‌గ్రేడ్ చేసుకోగలుగుతారు %–% ఇందులో ఆధునిక వ్యాపార ప్రక్రియలు,శిక్షణ, నైపుణ్య అభివృద్ధి,బ్రాండింగ్, మార్కెటింగ్ మద్దతు,వినియోగదారుల విశ్వాసంఅన్నీ పొందగలుగుతారు. అంతేకాకుండా, వారు తమ సొంత యాజమాన్యాన్ని కొనసాగించవచ్చు.శ్రీ వికాష్ గారు నేతృత్వంలోని జన శక్తి నయీ బ్రాహ్మణ సంఘం సహకారంతో, పింక్స్ అండ్ బ్లూస్, జూలై 9, 2025న హైదరాబాద్‌లోని రాంకోటిలోని షాలిమార్ ఫంక్షన్ హాల్‌లో ఒక భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాలలోని సెలూన్ల యజమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోనీ సెలూన్స్ కుటుంబంలో చేరడం వల్ల కలిగే ప్రయోజనాలు, మద్దతు నిర్మాణం మరియు భవిష్యత్తు సామర్థ్యం గురించి వారికి అవగాహన కల్పించడంపై ఈ ఈవెంట్ యొక్క ముఖ్య ఉద్దేశం.

"ఇది కేవలం ఒక వ్యాపార నమూనా కాదు %–% ఇది సంప్రదాయం, కమ్యూనిటీ, అభివృద్ధిపై ఆధారపడిన ఒక సామాజిక ఉద్యమం" అని సీతాదేవి మేడం అన్నారు.పింక్స్ అండ్ బ్లూస్ ఈ కార్యక్రమం ద్వారా సమగ్ర వృద్ధికి అనుకూలమైన అవకాశాలను కల్పించడాన్ని, మరియు స్థానిక ప్రతిభను, వారసత్వాన్ని కాపాడేందుకు తన నిబద్ధతను మళ్లీ వెల్లడించింది.

# బాధితులందరికీ ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలి : ఎన్.రామచంద్రరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: కల్తీ కల్లు తాగి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను గురువారం తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్.రామచంద్రారావు పరామర్శించారు. ఆసుపత్రిలో బాధితులకు అందుతున్న వైద్యంపై ఆయన ఆరా తీశారు. బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రామ్ చందర్ రావు మాట్లాడుతూ రోజువారి కూలిపని చేసుకొనే వారు ఇలా కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురవ్వడం బాధాకరమని అన్నారు. వీరందరికీ ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలిని అన్నారు. ఇప్పటికే కల్తీకల్లు వల్ల ఆరుగురు చనిపోయారని అన్నారు. ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం ఇక్కడచాలా స్పష్టంగా కనిపిస్తోందని అయిన ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం అందించాలని.. బాధితులందరికీ మెరుగైన వైద్యం ప్రభుత్వమే పూర్తిగా ఉచితంగా అందించాలని అన్నారు. అదేవిధంగా సమగ్ర విచారణ జరిపి ఇందుకు కారణమైన వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఒబిసి మోర్చా సభ్యులు ఆనంద్ గౌడ్, బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి , కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు , అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బిజెపి నాయకులు గురుప్రసాద్, పవన్ పాల్గొన్నారు.

# సింగపూర్‌లో ఉచిత విద్యా అవకాశం దక్కించుకున్న హైదరాబాద్ విద్యార్థిని




గచ్చిబౌలి మేజర్ న్యూస్ : హైదరాబాద్‌కు చెందిన దువా అహ్మద్ షెరీఫ్‌కు గ్లోబల్ భారతీయ అంతర్జాతీయ పాఠశాలలో చదివే అవకాశం లభించింది. ఆమెకు గ్లోబల్ పౌర విద్యార్థి పథకం కింద రెండు సంవత్సరాల సీనియర్ ద్వితీయక పాఠశాల (పదకొండు, పన్నెండు తరగతులు) పూర్తిగా ఉచితంగా చదివే అవకాశం లభించింది. ఈ విద్యకు సంబంధించిన రెండు సంవత్సరాల పాఠశాల ఖర్చులు, వసతి, భోజనం, జీవన ఖర్చులు అన్నీ కలిపి ఒక కోట్ల రూపాయల వరకు అవుతాయి. వీటన్నిటినీ పాఠశాలే భరిస్తుంది ఢిల్లీ ఏరోసిటీ ప్రాంతంలో నిర్వహించిన సత్కార కార్యక్రమంలో దువా సహా ఈ సంవత్సరం దేశం నలుమూలల నుంచి ఎంపికైన పదిమంది ప్రతిభావంతుల విద్యార్థులను సన్మానించారు. ఈ పథకం కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, కలలకు బలమిచ్చే పథకమని, భవిష్యత్తులో నాయకులుగా, సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు ఎదగాలని గ్లోబల్ పాఠశాలల సమూహం విద్యా ఉపనిర్వాహకుడు ప్రమోద్ త్రిపాఠి అన్నారు.

దువా ఎంపికకు కఠినమైన పరీక్షలు, ఇంటర్వ్యూ, సామాజిక బాధ్యత, సమస్యల పరిష్కార కౌశల్యాలపై పరిశీలనలు జరిగాయి. "ఈ పథకం నా జీవితంలో అత్యంత కీలక ఘట్టం. ఇది నా శ్రమకు గుర్తింపు. సమాజానికి ఉపయోగపడే విధంగా నేర్చుకోవాలని, ఉన్నతంగా ఎదగాలని ప్రేరణ కలిగిస్తోంది. ఇదే నిజమైన ప్రారంభం" అని దువా అహ్మద్ షెరీఫ్ తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. గ్లోబల్ భారతీయ అంతర్జాతీయ పాఠశాల ప్రతి సంవత్సరం ఈ విద్యా పథకాన్ని ప్రకటించి, అర్హులైన విద్యార్థులను ఎంపిక చేస్తూ, వారిని సింగపూర్ వంటి దేశాల్లో ఉన్నత విద్యకు పంపిస్తోంది. ఈ పథకం ద్వారా విద్యార్థులు సీబీఎస్ఈ విధానంలో లేదా అంతర్జాతీయ ద్వితీయక పాఠ్య ప్రణాళికలో తమ చదువును కొనసాగించవచ్చు. సింగపూర్ పాఠశాల అత్యుత్తమ బోధన సిబ్బంది, ఆధునిక సదుపాయాలతో ప్రపంచ స్థాయి విద్యను అందిస్తుంది.



గురుపౌర్ణమి సందర్భంగా కెపిహెచ్బి రోడ్ నెంబర్ 2 లో శ్రీశ్రీశ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ రాజా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫణీంద్ర, గంధం రాజు, అరవింద్ రెడ్డి, పిడికిటి గోపాల్ చౌదరి, రాజు ముదిరాజ్ భక్తులు పాల్గొన్నారు

# చేనేత కళాకారులకు వైద్య పరీక్షలు...



సోమాజిగూడ / మేజర్ న్యూస్ : చేనేతకళాకారులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్యం పట్ల ఇండియన్ సిల్క్ గ్యాలరీ నిర్వాహకులు శ్రద్ధ తీసుకోవడం మంచి పరిణామమని కార్డియాలజిస్ట్ డాక్టర్ టిప్పు సుల్తాన్ అన్నారు. గురువారం శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న చేనేత వస్త్ర ప్రదర్శన లోని చేనేత కళాకారులకు జయంతి హాస్పిటల్స్ వైద్య సిబ్బంది ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. బీపీ, షుగర్ తో పాటు పలు పరీక్షలు నిర్వహించి వారికి తగు సలహాలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. చేనేత కారుల ఆరోగ్యం పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని, వారి పనిలో నిమిత్తమై ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తుంటారని, వారికోసమే ఈ వైద్యశిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు వినయ్ కుమార్, శ్రీనివాసరావు తెలిపారు.

# తెలంగాణ బార్ కౌన్సిల్ సుంకర నరేష్‌పై జారీ చేసిన ఉత్తర్వులపై స్టే ఇచ్చిన హైకోర్టు



కాప్రా, మేజర్ న్యూస్:హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ ను బార్ కౌన్సిల్ నుంచి తొలగించడంపై హైకోర్టు బుధవారం స్టే జారీ చేసింది. తెలంగాణ బార్ కౌన్సిల్ ఈ నెల ఒకటవ తేదీన తొమ్మిది మంది న్యాయవాదుల ఫొటోలతో ఫేక్ సర్టిఫికెట్స్ కారణంగా బార్ కౌన్సిల్ సభ్యత్వాన్ని తొలగిస్తున్నట్లు ప్రకటించిన విషయం విధితమే. ఈ విషయంపై న్యాయవాది సుంకర నరేష్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ కౌన్సిల్ బాలయ్య తరుపున సీనియర్ న్యాయవాది మయూర్ రెడ్డి వాదనలు వినిపిస్తూ బార్ కౌన్సిల్ చర్య కుట్ర పూరితంగా, ఎటువంటి సహజ న్యాయ సూత్రాలు పాటించకుండా, ముందస్తు ప్రణాళికలో భాగంగా నరేష్ పేరును మిగిలిన న్యాయవాదులతో చేర్చడం ముమ్మాటికి పిటిషనర్ యొక్క ప్రతిష్టను దిగజార్చుడానికి చేసిన చర్య అని తెలిపారు. బార్ కౌన్సిల్ తరుపు న్యాయవాదికి మూడు రోజులు సమయం ఇచ్చి సమాధానం తెలపాలన్న న్యాయస్థానం సదరు న్యాయవాది వాదనలు విన్న తరువాత, పిటిషన కౌన్సిల్ వాదనలతో ఏకీభవించి బుధవారం సుంకర నరేష్ ను బార్ కౌన్సిల్ నుండి తొలగిస్తూ జారీచేసిన ఉత్తర్వులపై స్టే ఇచ్చింది.

# శ్రీ గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ గురు పూర్ణిమ వేడుకల్లో ముద్దగౌని లక్ష్మీప్రసన్న



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃగురుపూర్ణిమ సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ సాయిబాబా దేవాలయంలో డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్ సాయిబాబా వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్న ప్రసాద కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, మారుతి, పద్మ, శ్రీ దేవి, ప్రశాంత్‌గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీనివాసపురం శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు

## పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీనివాసపురం కాలనీ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురుపూర్ణిమ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలలో స్థానిక కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ గురుపూర్ణిమ హిందూ ధర్మంలో అత్యంత పవిత్రమైన పర్వదినంగా పరిగణించబడుతుందని ప్రతి ఏడాది ఆషాడ పౌర్ణమి నాడు ఈ పండుగను జరుపుకుంటారని జ్ఞాన దాతలైన గురువులకు మనఃపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియేసే ప్రత్యేక సందర్భమన్నారు. గురుపూర్ణిమ పర్వదినం ప్రతి ఒక్కరికి శాంతి, సంతోషం, ఆరోగ్యం అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాసపురం కాలనీ ప్రసిడెంట్ మధుగౌడ్, టెంపుల్ చైర్మన్ లక్ష్మినారాయణ, అసోసియేషన్ సభ్యులు, కాలనీల వాసులు హరిందర్‌రెడ్డి, సాయికిరణ్‌గౌడ్ త దితరులు పాల్గొన్నారు.

# అరెస్టులు, తోపులాటలతో హోరెత్తిన ఆప్ సచివాలయం ముట్టడి

- విద్యారంగ సమస్యల పై ఆప్ సచివాలయం ముట్టడి
- పోలీసులు, ఆప్ కార్యకర్తల మధ్య తోపులాట, పరిస్థితి ఉద్రిక్తం
- బలవంతంగా అరెస్ట్ చేసిన పోలీసులు
- ప్రభుత్వ నిర్లక్ష్యం తోనే విద్యారంగం అస్తవ్యస్తం
- విద్యా హక్కు చట్టం అమలు చేయాలి
- ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ గురువారం రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడించింది. ఆప్ శ్రేణులు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ సచివాలయం గేటు వద్ద బైఠాయించారు. ఈ సందర్భంగా పోలీసులు, ఆప్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగి పరిస్థితి ఉద్రికత్తగా మారింది, పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి వివిధ పోలీస్టేషన్ లకు తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. విద్య కమిషన్ సిఫార్సులను ప్రభుత్వం అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. ప్రైవేట్, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలల్లో లక్షల ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా బుక్స్, యూనిఫాంలు అమ్ముతున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అలాగే పెండింగ్ లోఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలను డిమాండ్ చేసారు. విద్యారంగంలోని సమస్యలను సర్కారు తీర్చకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని డాక్టర్ దిడ్డి సుధాకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు బుర్ర రాము గౌడ్, ఎండి. మజీద్, డా. అన్సారీ, విజయ్ ముల్లంగి, దర్శనం రమేష్, ఎండి. సోహైల్, డా. లక్ష్మ నాయుడు, జావీద్ షరీఫ్, కొడంగల్ శ్రీనివాస్, హేమ జిల్లోజు, షాబాజ్, రాకేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# 400 మంది విద్యార్థుల భవిష్యత్తు బలి




హైదరాబాద్ మేజర్ న్యూస్ :: మూసారాంబాగ్ గ్రీన్ ఫీల్డ్స్ ఇన్స్టిట్యూషన్స్ సిగ్మా ఇన్స్టిట్యూషన్ ఆఫ్ మేనేజ్మెంట్ మరియు మెడికల్ సైన్స్ వారు ప్రభుత్వం నుండి కళాశాలకు అనుమతి లేకుండా నడిపిస్తున్నారని ఆ కాలేజీ విద్యార్థులు తాము కట్టిన ఫీజులు మరియు సర్టిఫికెట్ ఇవ్వాలని గురువారం కాలేజీలో ధర్నా చేశారు. విద్యార్థులు పలుమార్లు మలక్పేట్ పోలీస్ స్టేషన్లో అలాగే డిఎంఓ ఆఫీస్ లో ఫిర్యాదు చేస్తే అలాంటి ఇన్స్టిట్యూషన్లు తెలంగాణలో లేవని గ్రీన్ ఫీల్డ్స్ ఇన్స్టిట్యూషన్స్ సిగ్మా ఇన్స్టిట్యూషన్ పర్మిషన్లు లేనట్టు డి ఎం ఓ ఆఫీసులో విద్యార్థులకు చెప్పడం జరిగింది. విద్యార్థులు వెళ్లి ఇన్స్టిట్యూషన్ యాజమాన్యాన్ని ప్రశ్నించగా మీకు చెప్పాల్సిన అవసరం లేదని మీరు ఎక్కువగా మాట్లాడితే నీపై పరువు నష్టం క్రిమినల్ కేసులు పెడతామని గ్రీన్ ఫీల్డ్స్ ఇన్స్టిట్యూషన్స్, సిగ్మా ఇన్స్టిట్యూషన్ యాజమాన్యం విద్యార్థులను బెదిరించారు. తమకు న్యాయం చేయాలి ఓయూ యూనివర్సిటీ పలు విద్యార్థి నాయకులను అలాగే ఎల్బీనగర్ సంఘ కార్యకర్త చిన్న గౌడ్ తో కలిసి గురువారం గ్రీన్ ఫీల్డ్స్ ఇన్స్టిట్యూషన్స్ సిగ్మా ఇన్స్టిట్యూషన్ ఆఫ్ మేనేజ్మెంట్ మరియు మెడికల్ సైన్స్ యజమానురాలైన



శ్రీలత రెడ్డిని ప్రశ్నించగా విద్యార్థులు చెల్లించిన ఫీజులు తిరిగి ఇచ్చేది లేదని కరాకండిగా చెప్పడమే కాకుండా స్థానిక కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి భర్త బొక్క మధుసూదన్ రెడ్డి మరియు గ్రీన్ ఫీల్డ్స్ ఇన్స్టిట్యూషన్స్, సిగ్మా ఇన్స్టిట్యూషన్ బిల్డింగ్ ఓనర్ బొక్క గోవర్ధన్ రెడ్డి విద్యార్థులను బెదిరించే ప్రయత్నం చేశారు. విద్యార్థులు మధ్యతరగతి కుటుంబానికి చెందిన వారని వారి తల్లిదండ్రులు ఎంతో కష్టపడి గ్రీన్ ఫీల్డ్స్ ఇన్స్టిట్యూషన్స్, సిగ్మా ఇన్స్టిట్యూషన్ కి ఫీజులు చెల్లించారు. గ్రీన్ ఫీల్డ్స్ ఇన్స్టిట్యూషన్స్, సిగ్మా ఇన్స్టిట్యూషన్ పై విద్యార్థులకు నమ్మకం లేదని వారు చెల్లించిన ఫీజులు మరియు సర్టిఫికెట్లను ఇవ్వాలని విద్యార్థులు కోరారు.

# సమాజంలో గురువులను గౌరవించుకోవాలి

## -మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్ పేట,మేజర్ న్యూస్: సమాజంలో గురువులను గౌరవించుకోవాలని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం గురు పౌర్ణమి సందర్భంగా అమీర్ పేట డివిజనులోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలను జరిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల గురు శిష్య బంధంలో విప రీత ధోరణులు వ్యక్తమవుతున్నాయన్నారు. గురువును దైవంగా భావించే చోట స్నేహితుడిగా చూస్తూ వారినే అవమానించే పరిస్థితులు నెలకొనడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఒక వ్యక్తి ఉన్నత స్థాయికి చేరడంలో గురువు పాత్ర ఎంతో ఉంటుందన్నారు. అందుకే తల్లిదండ్రుల తరువాతి స్థానం వారికి ఇవ్వబడిందన్నారు. గురువులు కూడా ఆ గౌరవాన్ని కాపాడుకునేలా వ్యవహరించాలని కోరారు. కేవలం చదువు చెప్పేవారే కాదు జీవిత పాఠాలను నేర్పించేవారు కూడా గురు సమానులని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి, ఆలయ ఈఓ నరేందర్ రెడ్డి, అమీర్ పేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోష్ కుమార్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, గోపి లాల్ చౌహాన్, కూతురు నర్సింహ, బలరాం, హరిసింగ్, జితేందర్ శుక్లా, సురేష్ గౌడ్, భూపాల్ రెడ్డి తదితరులున్నారు.

# గురు పౌర్ణమి వేడుకల్లో బాబా ఫసియుద్దీన్



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. గురు పౌర్ణమి పర్వదినమును పురస్కరించుకొని బోరబండ డివిజన్ పరిధిలో గల సాయిబాబా ఆలయంలో జరిగిన వేడుకల్లో స్థానిక కార్పొరేటర్, నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ ముఖ్యఅతిధిగా పాల్గొని స్వామి వారి ప్రతేక పూజలో పాల్గొన్న అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి డివిజన్ ప్రజలకు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు బాబాను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసుల మహేష్ గౌడ్, బస్తీ అధ్యక్ష్యులు ఆనంద్, దేవేందర్, బాలరాజు గౌడ్, టెంపుల్ చైర్మెన్ ఆనంద్, దశమత్ రెడ్డి, రవీందర్, మహేందర్ గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గురువులను సన్మానించిన రవికుమార్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : జీవితంలో మంచిగా ఉండడం, సన్మార్గంలో నడవడం, ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో మనకు ఎల్లప్పుడూ సరైన సూచనలు, సలహాలు ఇచ్చే గురువు పాత్ర చాలా కీలకమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు ఆల్విన్ కాలనీ డివిజన్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీందర్ రావు ఆధ్వర్యంలో ఎస్.ఎస్.డి గ్రామర్ స్కూల్ ప్రాంగణంలో నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు అధ్యక్షతన నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ గురుపౌర్ణమి వేడుకలు, హాఫీజ్ పేట్ డివిజన్, హుడా కాలనీ లోని లక్ష్మీ గణపతి ఆలయం వద్ద అనూష మహేష్ యాదవ్, బీజేపీ మహిళా మోర్చ పార్లమెంట్ కో కన్వీనర్ పద్మ ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత పారాయణం, ఆషాఢమాస గోరింటాకు సంబరాలలో పాల్గొని గురువులను రవికుమార్ యాదవ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనకు చిన్నతనంలో అన్ని నేర్పే గురువులుగా తల్లిదండ్రులు, తర్వాత చదువు, విజ్ఞానాన్ని అందించే ఉపాధ్యాయులు ఇలా వారు మాత్రమే కాకుండా జీవితంలో మంచిగా ఉండడం, సన్మార్గంలో నడవడం, ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో మనకు ఎల్లప్పుడూ సరైన సూచనలు, సలహాలు ఇచ్చే ప్రతి ఒక్కరు గురువుతో సమానమే మనం ఈరోజు అలాంటి వారిని సన్మానించుకుని వారికి మన కృతజ్ఞతలు తెలుపుతుంటాం ఎందుకంటే గురువు దేవుడితో సమానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజవర్గ, డివిజన్, మహిళా మోర్చ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

## 'అవంతి' కాలేజీ 34వ వార్షికోత్సవం




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : అవంతి డిగ్రీ ,పీజీ కాలేజీ 34వ వార్షికోత్సవం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పద్మశ్రీ టి.హనుమాన్ చౌదరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. విద్యను ఉపయుక్తం చేసుకోవడం సంపద సృష్టించడం జరగాలని అన్నారు.టాటా గ్రూప్, రిలయన్స్,పారిశ్రామిక వేత్తలు అంబాని, ఆదానీలు యువత నుండి మరింతమంది తయారు కావాలని కోరారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కోరినట్లు యువత కలలు కనాలి, వాటి సాధనకోసం కృషిచేయాలని తెలిపారు. తాను సాయుధపోరులో పాల్గొన్నకమ్యూనిస్టు వారసత్వమని,త్రిపురనేని రామస్వామి చౌదరి స్ఫూర్తి ఎందుకు?అని ప్రశ్నించే తత్వం నుండి ఎదిగానని అన్నారు. ఇప్పుడు సనాతనవాదిగా మారి హిందూ ధర్మం గొప్పతనాన్ని గ్రహించిన్నట్లు తెలిపారు.యూనివర్సిటీగా అవంతి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమంలో అవంతి గ్రూప్ కాలేజీల ఛైర్మన్ ఎం.శ్రీనివాసరావు(ఏపీ సాంస్కృతిక ,టూరిజం శాఖల పూర్వ మంత్రి),. ప్రొ.ఇంద్రకాంతి శేఖర్,సుమియా అజీజ్, శోభా (బ్రహ్మకుమారీస్)-అతిథులుగా పాల్గొన్నారు. ఎం.జ్ఞానేశ్వరి (ప్రెసిడెంట్), డా.ఎం.ప్రియాంక(జనరల్ సెక్రటరీ),శ్రవణ్‌కుమార్(ఎండీ),ఎంవీఎస్ఎస్ నందీస్(వైస్ ప్రెసిడెంట్), డా.వై.జయప్రద, డా.రాకేశ్, డా.ఎస్.అప్పారావు -సంస్థ ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులను ఆత్మీయంగా సత్కరించారు.

## పార్సిగుట్ట, వారాసిగుడాలో ఇష్టానుసారంగా నిర్మాణాలు



సీతాఫలమండి మేజర్ న్యూస్:సీతాఫలమండి, బౌద్ధనగర్ డివిజన్ పరిధులలో ఇష్టానుసారంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. పార్సిగుట్టలో పాతభవనంపై కొత్తనిర్మాణం కొనసాగిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. మరొకటి వారాసిగూడ వైన్స్ పక్కనే మెయిన్ రోడ్డును ఆనుకొని ప్రభుత్వ అనుమతులను పక్కన పెట్టి నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఈ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకొవాలని స్థానికులు కోరుతున్నారు.

## గురు పూర్ణిమ శుభాకాంక్షలు -కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి మేజర్ న్యూస్: గురుపూర్ణిమ సందర్భంగా కార్పొరేటర్ సామల హేమ సీతాఫలమండిలోని దత్తత్రేయ ఆలయం మరియు పద్మారావు నగర్‌లోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆమెను ఆశీర్వదించారు. ఆమె మాట్లాడుతూ తెలుగు నేలపై గురుపూర్ణిమ వేడుకలు ఆధ్యాత్మికతతో నిండి, శ్రద్ధాభక్తులతో నిండిపోయిన రోజు కావడమే కాదు... విద్యకు, వినయానికి, జీవితానికి మార్గం చూపే గురువులపట్ల కృతజ్ఞత చెప్పే మంచిరోజని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బి.అర్.ఎస నాయకులు కరాటే రాజు, అశ్విన్, పద్మ, అర్చన తదితరులు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ లో సమన్వయ లోపంతో ఉద్రికత...!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముషీరాబాద్ నియోజకవర్గం లో బోనాలు నిర్వహించే సుమారు 200 దేవాలయ కమిటీలకు దేవాదాయ శాఖ నుండి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది.భోలక్పూర్ దేవునితోట భ వాని శంకర దేవాలయం లో ఈ కార్యక్రమం జరిగింది.ఎమ్మెల్యే ముఠాగోపాల్ రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఎమ్మెల్యే వచ్చి 1 గం.సేపు ఎదురు చూసారు.ఎంపీ గాంది భవన్ లో ఉన్నాడు.అధికారులు నేతల సమన్వయ లోపం నాటకీయ పరిణామాల మధ్య గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి.ఎమ్మెల్యే ఆగ్రహంతో సభ నుండి వెళ్లిపోయాక ఎంపీ వచ్చి 2 చెక్కులను లాంచనంగా అందజేసి వెళ్లి పోయారు. అనంతరమ్ అధికారులు చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే చే 2 చెక్కులు పంపిణీ చేసేలా అధికారులు చొరవ చూపితే బావుండేదని ఆలయాల కమిటీ సభ్యులు పేర్కొన్నారు.నేతలు అధికారులు సమన్వయమ్‌తో అందర్నీ కలుపుకు పోవా లని బోనాలను శాంతీయుతంగా జరిగేలా చూడాలని ఆలయాల కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## సాయిబాబా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : అని ఎర్రబెల్లి సతీష్ రావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :సాయిబాబా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. గురు పూర్ణిమ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చిత్తారమ్మ దేవాలయంలో సాయి బాబా ఆలయం, ఆల్విన్ కాలనీ సాయి నగర్ శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం, ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీ సాయిబాబా ఆలయం, భాగ్యనగర్ కాలనీ లోని శ్రీ సాయిబాబా దేవాలయాల్లో ఎర్రబెల్లి సతీష్ రావు సందర్శించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్, మాధవరెడ్డి, సాయి గౌడ్, రాములు గౌడ్, నాగభూషణం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి కళ్యాణం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :నగర కేంద్ర గ్రంథాలయం లో రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం మూడురోజుల పాటు పండుగలా జరుపుకున్నారు.నగరం లోని అన్ని లైబ్రరీల నుండి ఉద్యోగులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తిరుమల లో శ్రీ వారి సేవ లో భాగంగా కేటాయించిన 7 రోజుల సేవ ముగించుకున్న బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు, జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి, లీలావతి, రుక్మిణి, సాకేత, శ్రీజ.. ఈ ఏడు రోజులు వెంకటేశ్వర స్వామి సన్నిధి లో భక్తులకు సేవ చేయడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా గీతా మూర్తి అన్నారు. మళ్ళీ ఇలాంటి సేవ కు ఎదురు చూస్తామని ఆమె పేర్కొన్నారు.

## ఏషియన్ పెయింట్స్ కొత్త కార్పొరేట్ ఫిల్మ్ 'సోచా భీ నహీ హెూగా' విడుదల




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతదేశంలో ఇళ్లను అందంగా ఉంచడంలో అగ్రగామిగా నిలిచిన ఏషియన్ పెయింట్స్ తాజాగా తమ కొత్త కార్పొరేట్ ఫిల్మ్ 'సోచా భీ నహీ హెూగా' ను విడుదల చేసింది. ఈ వీడియోల ద్వారా సృజనాత్మకత, డెకర్తో రంగుల వాడకాన్ని కొత్తగా అర్థం చేసుకునేలా చేస్తుంది. ఈ వీడియోల్లో ఒక యువ జంట తమ ఇంటిని పునఃనిర్మించుకునే క్రమంలో ఎదురయ్యే అనుభవాలను హృదయానికి హత్తుకునేలా చూపిస్తుంది. ఏషియన్ పెయింట్స్ మొబైల్ యాప్ సహాయంతో ఇంటి మార్పు ప్రక్రియ సులభంగా, ఆనందదాయకంగా, సరికొత్త ఐడియాలతో ఉంటుంది. ఈ వీడియోలలో ఏషియన్ పెయింట్స్ ఇంటి మార్పు ప్రాజెక్టులో ప్రతి దశలో ఇంటి యజమానులకు ఎలా మద్దతు ఇస్తారో చూపిస్తారు. ఎక్కడ ఆగిపోయినా, వారు అనుకున్న దాన్ని అందించేందుకు హైపర్ పర్సనలైజ్డ్ సలహాలు, ఇంటి సందర్శనలు, ఆన్‌లైన్ గైడెన్స్ లేదా స్టోర్‌లో నిపుణుల సాయం అందజేస్తారు.ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ ఎండీ, సీఈఓ అమిత్ స్వింగ్లే మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా గృహ యజమానుల ఆదరాభిమానాలు చూరగొంటున్నామని చెప్పారు. 'సోచా భీ నహీ హెూగా' ద్వారా పెయింటింగ్‌ను కేవలం ఒక కార్యనిర్వహణ ప్రక్రియగా కాకుండా, ప్రజల ఊహాశక్తిని మరిపించే దిశగా తీసుకువెళ్తున్నామని చెప్పారు. ఈ సిరీస్ ప్రతి ఇంటిని తమ వ్యక్తిత్వం ప్రతిబింబించే విధంగా చూడమని ప్రేరేపిస్తుందన్నారు. రంగులు, టెక్చుర్లు, డిజైన్‌లు అన్నీ ఒక ఉల్లాసభరితమైన అనుభూతిని ఇస్తాయన్నారు. మా నమ్మకం 'హర్ ఘర్ కుచ్ కెహతా హై' ద్వారా మనిషి తన ఇంటి రూపకల్పన కథను చెప్పగలగాలి అనే దిశగా ప్రయాణిస్తున్నామని తెలిపారు. ఈ ప్రయాణంలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములుగా చేసుకోవడానికి అందరినీ ఆహ్వానిస్తున్నామన్నారు. సౌందర్యం, సృజనాత్మకత, వ్యక్తిత్వం కలిసిన ఇంటి మార్పు యాత్రను ప్రారంభించమని కోరారు.

## బేయర్ నుండి సుప్రాడిన్ న్యాచురల్స్ జిన్సెంగ్ ప్రారంభం

**- పురుషుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన తొలి మల్టీవిటమిన్**




జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బేయర్ కన్స్యూమర్ హెల్త్ విభాగం, భారతదేశం నం.1 మల్టీవిటమిన్ బ్రాండ్ సుప్రాడిన్ పేరుతో సుప్రాడిన్ న్యాచురల్స్ జిన్సెంగ్ ను ప్రారంభించింది. ఇది పురుషుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన తొలి మల్టీవిటమిన్, దీని నూతన నినాదం "మార్నింగ్ వాలా జోష్, పూర్తె దిన్" అని ప్రకటించారు. ఈ ఫార్ములాలో 30% ఎక్కువ యాక్టివ్ జిన్సెంగ్, గ్రేప్‌సీడ్ ఎక్స్‌ట్రాక్ట్‌తో పాటు 12 విటమిన్లు, 5 మినరల్స్ ఉన్నాయి. ఇది వెజిటేరియన్, షుగర్-ఫ్రీ ఫార్ములా, మరియు 10 రెట్లు ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్ శక్తిని కలిగి ఉంది. ప్రస్తుతం పురుషులు ఉద్యోగం, కుటుంబ బాధ్యతలు, ఫిట్‌నెస్ లక్ష్యాలు వంటి అనేక అంశాలను సమతుల్యంగా నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఈ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన ఈ మల్టీవిటమిన్, శక్తి, ఏకాగ్రత మరియు మనశ్శాంతి కోసం మద్దతు ఇస్తుంది. బేయర్‌లో మేము వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను పరిశీలిస్తూ, గుణాత్మకతతో కూడిన ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను అందించేందుకు కట్టుబడి ఉన్నాం అని బేయర్ కన్స్యూమర్ హెల్త్ %-% సౌత్ ఆసియా క్లస్టర్ హెడ్ శ్రీ సందీప్ వర్మ తెలిపారు. "ఈ ప్రత్యేక మల్టీవిటమిన్ శక్తిని, ఏకాగ్రతను మరియు రిజిలియన్స్‌ను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. ఈ ఉత్పత్తి ప్రచారంలో, పురుషుల శక్తిని కేవలం జిమ్‌కే కాకుండా, ఉద్యోగ ప్రెజెంటేషన్లు, పిల్లల సంరక్షణ, ప్రయాణాలు, సమాజంతో అనుసంధానం వంటి అన్ని అంశాలకు అవసరమని హైలైట్ చేస్తున్నారు. సుప్రాడిన్ న్యాచురల్స్ జిన్సెంగ్ ద్వారా, బేయర్ ఒకే విధమైన పోషకాహార దృష్టికోణం నుంచి మౌలికంగా మారి, పురుషుల శరీర నిర్మాణం మరియు జీవనశైలి అవసరాలకు అనుగుణంగా రూపొందించిన నూతన దిశగా అడుగుపెడుతోంది.

## ఘనంగా గురు పౌర్ణమి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు నాగులూరి సాయిబాబా



సీతాఫలమండి మేజర్ న్యూస్: సీతాఫలమండి చిలకలగుడా శ్రీ సాయిబాబా సమేత బాలాంజనేయ దేవస్థానములో గురు పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజలో ఆలయ ముఖ్యులు కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త నాగులూరి సాయిబాబా పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హైదరాబాద్ యువ ఫుట్‌బాలర్లకు అంతర్జాతీయ గుర్తింపు

## లాలీగా యూత్ టోర్నమెంట్‌కి తొమ్మిది మంది ఎంపిక



సోమాజిగూడ/మేజర్ న్యూస్: మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరగనున్న ప్రపంచ ప్రఖ్యాత లాలీగా యూత్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ (అండర్%-%16) 2025 కోసం భారత్ తరపున ఎంపికైన 16 మందిలో తొమ్మిది మంది క్రీడాకారులు హైదరాబాద్‌కు చెందినవారూ ఎంపికైనారు. ఎంపికైన వారి లో ఫుట్‌బాల్ క్రీడాకారుల లో ఫవ్వాజ్ మహ్మద్ ఖాన్, అమాష్ యూసుఫ్ సుబ్హాని, మహ్మద్ అబాన్ హుస్సైన్, మహ్మద్ ఆఘా తాహా కురేషి, మహ్మద్ మహబూబ్ ఖాన్, ఐమాన్ సుబ్హాని, అర్మాన్ హుస్సైన్, అన్జర్ కురేషి, ఫహాద్ మహ్మద్ ఖాన్. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కోసం గ్రాస్హాపర్ స్పోర్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో భారత జట్టు ఎంపిక చేయబడింది. మొత్తం జట్టులో హైదరాబాద్ నుంచి 9 మంది, రాజస్థాన్ నుంచి 3 మంది, మహారాష్ట్ర నుంచి 2 మంది, ఈశాన్య భారతం నుంచి 2 మంది ఉన్నారు. జట్టు ఈ రాత్రి హైదరాబాద్ నుంచి బయలుదేరి, జూలై 15న తిరిగి రానుందనీ సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు. లాలీగా యూత్ టోర్నమెంట్ అనేది స్పెయిన్‌కు చెందిన ప్రముఖ ఫుట్‌బాల్ లీగ్ “లా లీగా” నుండి అధికారిక అనుమతి పొందిన ప్రపంచంలో మొట్టమొదటి యూత్ టోర్నమెంట్. ఇది లీగ్–కమ్–నాకౌట్ విధానంలో జరుగుతుంది. ఈసారి స్పెయిన్, చైనా, జపాన్, మలేషియా, ఇండోనేషియా, బాంగ్లాదేశ్, థాయ్‌లాండ్, కొరియా తదితర 10 దేశాలు ఈ పోటీలో పాల్గొంటున్నాయి. ఎంపికల ప్రాసెస్: హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన క్వాలిఫైయింగ్ టోర్నమెంట్‌లో 16 జట్లు, సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వారిలో అత్యుత్తమ ప్రతిభ చూపిన 16 మందిని జాతీయ బృందంగా ఎంపిక చేశారని బృందం కోచ్ మరియు మేనేజర్ ఆఘా ముజఫ్ఫర్‌ఉద్దీన్ తెలిపారు. “మా తొలి మ్యాచ్ స్పెయిన్‌తో ఉంటుంది. అనంతరం ఇండోనేషియా, మలేషియా, థాయ్‌లాండ్ జట్లతో తలపడతాం,” అని ఆయన వివరించారు. అంతర్జాతీయ అవకాశాలు: 2021లో ప్రారంభమైన ఈ లాలీగా యూత్ టోర్నమెంట్ ఆసియాలోని ప్రతిభావంతులైన యువ ఆటగాళ్లకు అంతర్జాతీయ %వఞజూశీంబతీవ%, పోటీ అనుభవం, ప్రొఫెషనల్ పరిచయం కల్పించే వేదికగా పేరుగాంచింది. ఇటీవలే స్పెయిన్ యూరో 2024 విజేతగా నిలిచిన నేపథ్యంలో, లాలీగా ఫుట్‌బాల్‌కు మరింత ప్రాధాన్యత లభించింది. హైదరాబాద్ యువ క్రీడాకారులు ఈ టోర్నమెంట్ ద్వారా తమ ప్రతిభను ప్రపంచానికి చాటే అవకాశాన్ని అందిపుచ్చుకున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు.

# రెడీ మిక్స్ వాహనం ఢీకొని వ్యక్తి మృతి



చందానగర్, మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన వ్యక్తిని హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఖమ్మం జిల్లా కొల్లూరు మండలం రాళ్ల బౌజారా అనే గ్రామానికి చెందిన గుర్ర వెంకట రామారావు (28) జీవనోపాధి కోసం నగరానికి వలస వచ్చి రాపిడోలో 2 వీలర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలోనే గురువారం నల్లగండ్ల ఫ్లై ఓవర్ పై సిగ్నల్ వద్ద రామారావు తన ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా వేగంగా వచ్చిన రెడీమిక్స్ లారీ అతన్ని ఢీకొట్టింది. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అతన్ని హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు రామారావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఇంటి వద్దే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంలో భాగంగా డివిజన్‌కు చెందిన నలుగురికి ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకుల చుట్టు తిరిగాల్సిన అవసరం లేకుండా ప్రజల వద్దకే పాలన అంటు మా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సూచన మేరకు లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

# చిత్రకళలో మార్గదర్శిగా ‘పికాసో’ ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్



రవీంద్రభారతి మేజర్ న్యూస్ 10 : ఎందరో విద్యార్థులు చిత్రకళ పట్ల ఆసక్తి కనబరిచి, ఉపాధ్యాయులుగా స్థిరపడటం ఆశ్చర్యకరం కాదు. వయస్సుతో సంబంధం లేకుండా చిన్నారులు నుంచి పెద్దవారి వరకూ వారి స్వంత శైలిలో కళను అభివృద్ధి చేసుకోవడానికి సహాయపడుతున్న ప్రఖ్యాత సంస్థ ‘పికాసో ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ పికాసో ది స్కూల్ సంస్థను 2011లో స్థాపించిన రమేష్ భైరు గత 14 సంవత్సరాలుగా అనేక మంది విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తున్నారు. విద్యార్థులతో పాటు పెద్దవారు కళలో ఆసక్తితో ప్రొఫెషనల్ కోర్సులు చేయాలనుకునే యువతకు సంస్థ శిక్షణను అందిస్తోంది. ప్రముఖ విద్యాసంస్థలలో అడుగు పెట్టిన విద్యార్థులు పికాసో సంస్థ నుండి శిక్షణ పొందిన 100 మందికి పైగా విద్యార్థులు ఎన్ఐడి ,ఎఫ్ డిడిఎల్, బిఎఫ్ఎ , ఎంఎఫ్ ఏ , బి ఆర్చ్ , టిటిడి లాంటి జాతీయ స్థాయి కళా విద్యా సంస్థలలో ప్రవేశం సాధించారు. అంతేకాకుండా, 300 మందికి పైగా విద్యార్థులు ఇంటర్నేషనల్, నేషనల్, రాష్ట్ర స్థాయిలో ఉన్న స్కూల్స్‌లో చిత్రకళ ఉపాధ్యాయులుగా స్థిరపడ్డారు. పురస్కారాల పరంపం గత 14 సంవత్సరాలలో పికాసో సంస్థ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలలో 250 గోల్డ్ మెడల్స్, 600 సిల్వర్ మెడల్స్, 800 ప్రత్యేక పురస్కారాలతో పాటు క్యాష్ బహుమతులు సాధించారు. 50 కంటే ఎక్కువ చిత్రకళ ప్రదర్శనలు కూడా నిర్వహించారు. లిస్థాపకుడు రమేష్ భైరు ప్రస్థానం సంగారెడ్డి జిల్లాలోని మారుమూల గ్రామం కృష్ణాపురం నుండి వచ్చిన రమేష్ భైరు చిత్రకళపై మక్కువతో హైదరాబాద్‌కి వచ్చారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో బిఎఫ్ఏ పూర్తి చేసి, పశ్చిమ బెంగాల్‌లోని శాంతినికేతన్ విశ్వవిద్యాలయంలో ఎంఎఫ్ఏ చదువుకున్నారు. విద్య పూర్తి తర్వాత కళను నేర్చుకోవాలనుకునే వారికి మార్గనిర్దేశనం చేయాలనే సంకల్పంతో ‘పికాసో ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్’ను స్థాపించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలలో అత్యుత్తమ చిత్రకళ ఉపాధ్యాయుడిగా ఎన్నో అవార్డులు అందుకున్నారు. ఈ సంస్థను జాతీయ స్థాయిలో ఉత్తమ చిత్రకళ సంస్థగా గుర్తించి అనేక అవార్డులు ప్రదానం చేశారు. సామాజిక అభ్యుదయానికి కళ మార్గం కరోనా కాలంలో (2020) విద్యార్థులతో కలిసి కోవిడ్ పై 111 కళాకృతులు ప్రదర్శిస్తూ ఒక ప్రత్యేక ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వహించి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించారు. ఇప్పటివరకు దాదాపు 4వేల మంది విద్యార్థులు, సంస్థ ద్వారా శిక్షణ పొంది వివిధ కళారంగాల్లో తమ స్థానం సంపాదింకున్నారు. చిత్రకళను పాఠశాల స్థాయిలో జీవనశైలి చేసిన పికాసో ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌కి ఇది నిజమైన ఘనత!.

# నూతన నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్లోని వాటర్ వర్క్స్ , మున్సిపల్ పనులను గురువారం పరిశీలించారు. హిమాయత్ నగర్, స్ట్రీట్ నెంబర్ 14 లోని రైన్ వాటర్ , డ్రైనేజ్ సమస్యల పరిష్కారానికి చేపట్టిన నిర్మాణ పనులను తనిఖీ చేశారు. స్థానికుల కోరిక మేరకు జలమండలి , మున్సిపల్ అధికారులు కాంట్రాక్టర్ తో మాట్లాడి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు . స్ట్రీట్ నంబర్ 7 లో నూతనంగా వేసిన సిసి రోడ్డుకు మరమ్మతులు చేయాలని జలమండలి మరియు మున్సిపల్ అధికారులకు సూచించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజాపనులను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, మహేష్, జాకీ, జైస్వాల్, అజర్, అఖిల్, అభిషేక్, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సనాతనధర్మంలో గురువులను గౌరవించుకోవడం భాగమే

## ఘనంగా గురుపూజ మహోత్సవం



రవీంద్రభారతి మేజర్ న్యూస్ 10 : సనాతనధర్మం లో గురువులను గౌరవించుకోవడం భాగమేనని ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం అన్నారు. తెలంగాణ భాషాసాంస్కృతిక శాఖ సౌజన్యంతో కళా విపంచిశ్రీ కళానికేతన్ సంయుక్తంగా ఆధ్వర్యంలో ‘గురుపూజ మహోత్సవం’ రవీంద్రభారతి సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. ఓలేటి పార్వతీశం పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ప్రతి మనిషి జీవితంలో గురువు ఉంటాడని పేర్కొన్నారు. గురువు సమాజ మార్గదర్శనం చేస్తారని తెలిపారు. సనాతన ధర్మంలో గురువులు ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంటారని వివరించారు. అనంతరం ప్రఖ్యాత నటులు, దర్శకులు, రచయిత కళాకౌముది జి.ఎస్.ఎన్. శాస్త్రి, ప్రముఖ నటులు, దర్శకులు విశ్రాంతాచార్య లుఆచార్య డి.యస్.యన్. మూర్తి , ప్రముఖ రచయిత, సంగీతజ్ఞులు కేంద్రీయ విశ్వవి ద్యాలయము డా. పురుషోత్తమాచార్యులును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రముఖ రంగస్థల నటులుతడకమళ్ళ రామచంద్రరావు, పత్రికా సంపాదకులు మహ్మద్ రఫీ, రంగస్థల అధ్యాపకులు సమ్మెట వెంకటరమణ , శ్రీ కళానికేతన్‌అధ్యక్షుడు సాధు శ్యాంప్రసాద్, కళావిపంచి అధ్యక్షుడు బొప్పన నరసింహా రావు, (బుజ్జి) భాగి శివ శంకర శాస్త్రి పాల్గొన్నారు.

# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రతి మానవుడు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని, దైవచింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. గురువారం గురు పౌర్ణమి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోనీ వివిధ ప్రాంతాల్లో సాయిబాబా ఆలయాల్లో జరిగిన గురు పౌర్ణమి వేడుకల కార్యక్రమాలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో శ్రీ సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగనాయప్రసాద్, మాజీ కార్పొరేటర్ సుజాత, నాయకులు బొబ్బ శ్రీనివాస్, ఏనుగుల రాజశేఖర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, అజయ్ వర్మ, శ్రీశైలం యాదవ్, మల్లేష్, స్థానిక నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ సాయిబాబా ఆలయంలో జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక పూజలు



హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : గురు పౌర్ణమి మహోత్సవం సందర్భంగా మియాపూర్ గ్రామంలో సాయిబాబా ఆలయానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్ హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల కృష్ణ గౌడ్, రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, నల్లా సంజీవ్ రెడ్డి, బాలింగ్ యాదగిరి గౌడ్, రాగిర్ శంకర్ గౌడ్, రాగిర్ శ్రీకాంత్ , వీరమల్ల వీరేందర్ గౌడ్, వీరమల్ల ప్రశాంత్ గౌడ్, అశోక్ గౌడ్, కృష్ణ గౌడ్, రవి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాచమల్ల కరణ్ గౌడ్, రాచమల్ల సతీష్ గౌడ్, కూన సత్యం గౌడ్, బందరు గోపాల్ ముధిరాజ్, తాండ్ర వెంకటేష్ గౌడ్, తాండ్ర రాజు గౌడ్, తాండ్ర రాంచందర్ గౌడ్, తాండ్ర శ్రీనివాస్ గౌడ్, చేగూరి హనుమంత్ గౌడ్, చేగూరి కిషోర్ గౌడ్, చేగూరి సాయి గౌడ్, చేగూరి కిరణ్ గౌడ్, చేగూరి క్రాంతి గౌడ్, యెల్లంకి శ్రీనివాస్ గౌడ్, కందికొండ శ్రీనివాస గౌడ్, రామకృష్ణ గౌడ్, తాండ్ర సాయి గౌడ్, మన్నె సురేష్ ముధిరాజ్, తిరుపతి, మన్నె విజయ్ ముధిరాజ్, మన్నె నరేందర్ ముధిరాజ్, మన్నె కుమార్ ముధిరాజ్, బండారు శ్రీనివాస్ ముధిరాజ్, బండారు చిరంజీవి ముధిరాజ్, బండారు అనిల్ ముధిరాజ్, బాబు గౌడ్, ప్రకాష్ గౌడ్, నాని గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రపురి పబ్లిక్ స్కూల్‌కి “హొప్” ప్రోగ్రామ్‌లో విశిష్ట గౌరవం

## విద్యార్థుల సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధికి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రోత్సాహం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ తెలుగు రాష్ట్రాల్లో విద్యార్థుల సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి దృష్ట్యా ప్రముఖ ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ “హొప్” అనే ప్రత్యేక ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఇందులో భాగంగా కొద్ది విద్యాసంస్థలను ఎంపిక చేసి, ప్రతీ స్కూల్‌లో ఆరుగురు ట్రైనర్ల బృందం ద్వారా పది రోజుల పాటు ప్రత్యేక శిక్షణ నిర్వహించడానికి నిర్ణయం తీసుకుంది. ఈ గౌరవప్రదమైన ప్రోగ్రామ్‌కు చిత్రపురి పబ్లిక్ స్కూల్ ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. చిత్రపురి ప్రెసిడెంట్ అనిల్ కుమార్ వల్లభనేని , వారి కమిటీ పరిపాలనలో వివిధ రంగాల్లో విశేషంగా అభివృద్ధి చెందుతున్న చిత్రపురి పబ్లిక్ స్కూల్‌ను తొలిప్రయత్నంగా “హొప్” ప్రోగ్రామ్‌కు ఎంపిక చేయడం సంతోషకరం. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్, కమ్యూనికేషన్, లీడర్షిప్ స్కిల్స్ వంటి అనేక విషయాల్లో అవగాహన కల్పించబడింది. చివరి రోజు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయడం కూడా జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ ఇన్‌చార్జ్ కొంగర రామకృష్ణ ప్రసాద్ , ప్రిన్సిపాల్ కరుణ బిందు , ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. ఈ అవార్డు మన స్కూల్‌కు




ప్రత్యేక గౌరవం. విద్యార్థుల భవిష్యత్‌కు మేలు చేకూర్చే ఈ అవకాశం కల్పించిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సంస్థకు, విశ్వనాథ శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# మధురానగర్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం








వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి వారి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి కాలనీ వాసుల నుండి విశేష స్పందన లభించింది. శ్రీరాం నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వారు నిర్వహించిన ఈ శిబిరంలో డాక్టర్ దీప్తి (గైనకాలజిస్ట్), డాక్టర్ ఎస్.అజయ్ కుమార్ (ఫిజియోథెరపిస్ట్), డాక్టర్ ఎం.కృష్ణకుమార్ (ఫ్యామిలీ ఫిజీషియన్), డాక్టర్ ఎల్.ప్రేమ్ ఆశ్రిత (జనరల్ ఫిజీషియన్ అండ్ మెడికల్ ఆఫీసర్), డాక్టర్ రోహన్ సింగ్ (టిబి స్పెషలిస్ట్) తదితరులు తమ సిబ్బందితో కలిసి సేవలందించారు. అంతేగాక ఈ వైద్య శిబిరంలో ఉచితంగా సీబీసీ, హెచ్‌బీఏ1సీ, ఎఫ్‌బీఎస్, లిపిడ్ ప్రొఫైల్, ఎల్ఎఫ్‌టీ, ఆఎఫ్‌టీ ఇంకా క్యాల్షియం పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో కాలనీ వాసులేగాక, పరిసర కాలనీల ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొని సేవలను వినియోగించుకున్నారు. కాలనీ సంక్షేమ సమితి ఉపాధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, సంయుక్త కార్యదర్శి, కార్యవర్గ సభ్యుల పర్యవేక్షణలో ఈ శిబిరాన్ని నిర్వహించారు.

# సాయిబాబా తన నడవడినే మనకు ఆదర్శంగా చేసి చూపారు : ఆస్కాని మారుతి సాగర్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : సాయిబాబా తన నడవడినే మనకు ఆదర్శంగా చేసి చూపారని ఆస్కాని మారుతి సాగర్ అన్నారు. గురువారం గురు పౌర్ణిమ సందర్భంగా నిజాంపేటలోని శ్రీ సాయినాథుని దేవాలయంలో అంగరంగ వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు ఏనుగుల రాజశేఖర్ రెడ్డిలు పాల్గొని, శ్రీ సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుని పట్ల మనం ఎంత ఆరాధనాభావంతో ఉండాలో, వినయవిధేయతలు చూపాలో షిర్డీ సాయిబాబా స్వయంగా ఆచరించి చూపారని అన్నారు.

# గురుపౌర్ణమి సందర్భంగా బాబా ఆలయాల్లో నవీన్ యాదవ్ ప్రత్యేక పూజలు






వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: గురుపౌర్ణమి సందర్భంగా గురువారం పలుచోట్ల బాబా ఆలయాల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వెంగళరావునగర్ డివిజన్‌లోని జీటీఎస్ కాలనీ బాబా ఆలయంలోనూ, కృష్ణానగర్ బి’ బ్లాక్ సాయిబాబా ఆలయంలోనూ, షేక్‌పేట్ సాయిబాబా ఆలయం తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ గురువులను గౌరవించే మన సాంప్రదాయం ఎంతో గొప్పదని, అజ్ఞాన చీకటి నుండి విజ్ఞానం అనే వెలుగు వైపు నడిపించే వారే గురువులని, ఈ గురు పౌర్ణమి సందర్భంగా మన జీవన దారిలో ప్రతి అడుగున వెలుగునిచ్చే గురువుకి నమస్కరిస్తున్నానని పేర్కొన్నారు.

# కల్తీ కల్లు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాచర్ల భద్రయ్య



కూకట్ పల్లి మేజర్ న్యూస్: కల్తీ కల్లు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాచర్ల భద్రయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీత కార్మికుల ముసుగులో నకిలీలు కళ్ళు దందాలకు పాల్పడుతూ కోట్ల రూపాయలు అక్రమంగా దోచుకుంటున్నారు పేద మధ్యతరగతి ప్రజల కు కల్తీ కల్లు విక్రయిస్తూ జీవితాలతో ఆడుకుంటున్నారు . ప్రమాదకరమైన క్లోరల్ హైడ్రేటు , డైజోఫాం ,సిట్రస్ యాసిడ్ లాంటి రసాయనాలను నగర శివారు పారిశ్రామిక వాడలలోని కొన్ని పరిశ్రమల నుంచి చాటుగా కొనుగోలు చేసి కల్తీ కల్లు తయారీకి ఉపయోగిస్తున్నారు . ఈ దందాలు తెలిసి కూడా సంబంధిత అధికారులు లంచాలకు మరిగి ఈ కల్తీ వ్యాపారాన్ని నిర్మూలించకపోవడంతో ఎన్నో కుటుంబాలు అనారోగ్యాలు బారిన పడి ఆర్థికంగా చితికి పోతున్నాయి . ఇప్పటికైనా నకిలీ గీత కార్మికుల ఆగడాలను అరికట్టకపోతే మునుముందు మరెన్నో ఘోరాలను చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ నకిలీ గీత కార్మికుల కు తాటి చెట్టు ఎక్కి కల్లు తీసే పరీక్షలు పెట్టి అనర్హుల కల్లు దుకాణం లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము . అర్హులైన గీత కార్మికులను గుర్తించి వారికి దుకాణం లైసెన్సులు మంజూరు చేయాలని కోరుతున్నాము . మాయదారి కల్లు మాఫియా నిర్వహిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం . పవిత్రమైన గీత వృత్తికి కళంకం తీసుకొస్తున్న వారి ఆటలు సాగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం . హైదరాబాద్ అడ్డగా కల్లు మాఫియా నిర్వహిస్తూ ప్రమాదకరమైన రసాయనాలను మన తెలుగు రాష్ట్రాల్లో నే కాకుండా మహారాష్ట్ర ,మధ్యప్రదేశ్ , రాజస్థాన్ మరికొన్ని రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారు. ఇలాంటి దుర్మార్గమైన వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని పోలీసులు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# గురు పౌర్ణమి పురస్కరించుకుని గురువులకు ఘన సత్కారం

## పాదపూజ చేసి రుణం తీర్చుకున్న బిజెపి నేత సురభి రవీందర్ రావు






కూకట్ పల్లి మేజర్ న్యూస్: గురు పౌర్ణమి సందర్భంగా శేర్లింగంపల్లి కాన్స్టిట్యుయన్సీ 124 డివిజన్ ఆల్విన్ కాలనీ ఎస్ ఎస్ డి గ్రామర్ హైస్కూల్లో గురు పౌర్ణమి వేడుకలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ కార్పొరేటర్ సురభి రవీందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, పదిమంది గురువులకు పాదపూజ, సన్మానం నగదు బహుమతి అందజేసి ఘనంగా సత్కరించారు. అలాగే పలువురు ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్య క్రమానికి అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్ర రావు, కో కన్వీనర్ మణి భూషణ్, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 బి ఎక్స్ గవర్నర్ దుర్గావాణి సురభి, రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యదర్శి , సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ మెంబర్ చెన్నమనేని స్రవంతి, రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులు ఎల్ నరేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, బుచ్చిరెడ్డి, సెక్రటరీ విజిత్ వర్మ, కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ, నర్సింగ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అరవింద్, నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి, వేణు, వెపన్ రాజుగారు, కమల్, విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రావు, టప్ప రఘు, పి వి సుబ్బారావు, సైదులు, రామ్ రెడ్డి, మల్లారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, భూపాల్ రెడ్డి, రాజి రెడ్డి, రఘు , జయశ్రీ , శ్రీహరి యాదవ్ గారు, జ్యోతి, ట్రెజరర్ శ్వేత, శ్రీకాంత్ యాదవ్, కనక చంద్ర, నవీన్ గౌడ్, భరత్, రామచంద్రుడు ఇంకా అనేకమంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి పూజలు



నల్లకుంట, మేజర్ న్యూస్: గురుపౌర్ణమి పర్వదినాన్ని గురువారం ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నల్లకుంటలోని శంకరమఠంలో పలు విశేష పూజలు నిర్వహించారు. వేదమంత్రాలతో చండి హోమం జరిపారు. శివం రోడ్ లోని శ్రీ షిర్డీ సాయిబాబా సంస్థాన్ దేవాలయంలో సంప్రదాయ బద్ధంగా ఏకాదశ కలశ స్థాపనపూర్వక అభిషేకం నిర్వహించారు. శివంలో అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ సత్యసాయి వ్రతము జరిపారు.

# శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో...కంప్యూటర్ ఆపరేటర్ అభిలాష్ అక్రమాలు

● జెడ్‌సి కంప్యూటర్ లాగిన్ చేసేందుకు యత్నం ● ఆపరేటర్‌ను సస్పెండ్ చేసిన జెడ్‌సి

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ అభిలాష్ అక్రమాలకు పాల్పడ్డాడు. బుధవారం అర్ధరాత్రి జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ కంప్యూటర్ ను లాగిన్ తెరిచేందుకు యత్నించాడు. ఈ క్రమంలో జోనల్ కమిషనర్‌కు ఓటీపీ రావడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో జోనల్ కమిషనర్ అప్రమత్తమయ్యారు కింది స్థాయి అధికారులను విచారణకు ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్ల లాగిన్‌లు కూడా తెరిచినట్లు అధికారులు గుర్తించారు. ఘటనపై ఆరా తీసిన జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే విచారణకు ఆదేశించారు. దీనిపై విచారణ జరిపిన సీపీ శ్యామ్ కార్యాలయంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ అభిలాష్ లాగిన్ ఓపెన్ చేయడానికి ప్రయత్నించినట్లు గుర్తించారు. కంప్యూటర్ ఆపరేటర్ అభిలాష్ ని జోనల్ కమిషనర్ హేమంత్ భోర?డే సస్పెండ్ చేశారు. గతంలో కూడా టౌన్ ప్లానింగ్ ఏసిపి, సెక్షన్ ఆఫీసర్లు లాగిన్స్ ఓపెన్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇది వరకు వివిధ సర్కిళ్లలో కూడా పని చేసిన ఆపరేటర్ అభిలాష్ గతంలో పని చేసిన ప్రాంతాల లాగిన్స్ కూడా వినియోగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎల్ ఆర్ ఎస్ ఇతర ఫైల్స్ క్లియర్ చేసేందుకు యత్నించినట్లు సమాచారం. విచారణ అనంతరం అభిలాష్‌ను జోనల్ కమిషనర్ హేమంత్ కంప్యూటర్ ఆపరేటర్ అభిలాష్ సస్పెండ్ చేశారు.

# సిపిఐ రాష్ట్ర 4వ మహాసభ విజయవంతం చేయండి

### సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సిహెచ్ దశరథ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆగస్టు 19 నుంచి 22 వ తేది వరకూ కుత్బుల్లాపూర్ మండలం షాపూర్ నగర్ లో నిర్వహించ నున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4 వ మహా మహాసభలు విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సిహెచ్ దశరథ్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన మల్కాజిగిరి సీపీఐ నాయకులతో కలిసి ఇంటింటికి సిపిఐ కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన పలువురిని కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో చేసిన పోరాటాలను వివరిస్తూ విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విరాళాల సేకరణ కార్యక్రమంలో భాగంగా తాము, వివిధ పార్టీ ల నేతలను కలిసినట్లు చెప్పారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోనగిరి సురేష్ యాదవ్, టిఆర్ఎస్ నేత ఏకే మురుగేష్, సంఘ సేవకుడు ముత్తయ్య గౌడ్ లను కలవగా ఈ మహాసభల విజయవంతా నికి తమ వంతు ఆర్థిక సహాయం అందజే స్తామని వారు హామీనిచ్చారని సీపీఐ నేత దశరథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మల్కాజిగిరి మండల కార్యదర్శి టి.యాద య్య గౌడ్, సహాయ కార్యదర్శి కాసర్ల నాగరా జు, నాయకులు బి.యాదగిరి, ఎస్ కే అజీజ్, బి.లింగం తదితరులు పాల్గొన్నారు

# నాణ్యత, నమ్మకానికి గుర్తింపుగా ఐఎస్ఓ సర్టిఫికేషన్

## డీఎస్సీఐ డైరెక్టర్ డా. జి. రామేశ్వర్ రావు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా లో గురువారం జరిగిన సిబ్బంది సమావేశంలో హైమ్ ఇంటర్నేషనల్ ఆడిట్ సంస్థ ఆడిటర్ శ్రీ ఏ. శివయ్య మాట్లాడుతూ ు "ఐ ఎస్ ఓ అనేది 'ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్' అనే అంతర్జాతీయ ప్రమాణ సంస్థ. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థలు, శిక్షణా సంస్థలు, పరిశ్రమలు మొదలైనవి ప్రజలకు అందించే సేవలు, ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో ఒక తృతీయ పక్షం ద్వారా ఆడిట్ చేసి నిర్ధారించినపుడే ఐఎస్ఓ సర్టిఫికేట్ మంజూరు అవుతుంది" అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: "ఒక సంస్థకు ఐఎస్ఓ సర్టిఫికెట్ ఇవ్వాలంటే, అందులో నాణ్యత, భద్రత, పర్యావరణ పరిరక్షణ, శుభ్రత, సిబ్బంది క్రమశిక్షణ, పరిపాలన వ్యవస్థ, ఆరోగ్య సంరక్షణ మొదలైన అంశాలన్నీ పరిశీలించాల్సి ఉంటుంది. వాటి ఆధారంగా మాత్రమే సర్టిఫికేట్ మంజూరు జరుగుతుంది. ప్రస్తుతానికి క్వాలిటీ మేనేజ్‌మెంట్ కోసం ఐ ఎస్ ఓ 9001, పర్యావరణ నిర్వహణ కోసం ఐ ఎస్ ఓ 14001, సురక్షిత పనితీరు కోసం ఐ ఎస్ ఓ 45001, శక్తి నిర్వహణ కోసం ఐ ఎస్ ఓ 50001 వంటి ప్రమాణాల ఆధారంగా సంస్థలను అంచనా వేస్తాం" అని వివరించారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా గత మూడేళ్లుగా ఈ అన్ని ప్రమాణాల్లో అగ్రస్థానంలో నిలుస్తూ ఐ ఎస్ ఓ గుర్తింపును నిరంతరం పొందుతోందన్నందుకు ఆడిటర్ శివయ్య, రేవతి గారు కాలేజ్ డైరెక్టర్ డా. జి. రామేశ్వర్ రావు మరియు వారి టీంను అభినందించారు. ఈ సందర్భంగా ఈఎస్సి ఐ డైరెక్టర్ డా. జి. రామేశ్వర్ రావు మాట్లాడుతూ ు "ఐ ఎస్ ఓ సర్టిఫికేషన్ అనేది నాణ్యతకు అధికారిక గుర్తింపు లాంటిది. ఇది వినియోగదారుల నమ్మకాన్ని పెంచడమే కాకుండా, సంస్థ యొక్క మార్కెట్ పరంపరను కూడా విస్తరించేందుకు దోహదపడుతుంది. %జూజ×%లో గత నాలుగు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా అభ్యర్థులు శిక్షణ పొందుతూ, అద్భుతమైన ఫాకల్టీ బృందంతో నాణ్యతా సేవలను అందించగలుగుతున్నాం. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న ఆధునిక సదుపాయాలు, ప్రాంగణంలోని శుభ్రత, ఉద్యోగుల నిబద్ధత వల్ల ఈ గుర్తింపు సాధ్యమైంది" అని తెలిపారు. ఈ సమావేశంలో ఈ ఎస్ సి ఐ చీఫ్ శ్రీ ఎస్. లక్ష్మీకాంత రావు, డా. పి. రాజారావు, మేనేజ్మెంట్ %�డ% టెక్నాలజీ విభాగాధిపతి డా. జ్యోతి, డా. భరత్ తదితరులు పాల్గొన్నారు. ఆడిట్ బృందానికి వీరు పూర్తి సహకారం అందించారు. శివయ్య చివరగా పేర్కొనడం ఏమంటే: "గచ్చిబౌలి ఈఎస్సి ఐ గత అయిదేళ్లుగా అన్ని ప్రమాణాల్లో అత్యుత్తమంగా పని చేస్తోంది. నేను ఆడిట్ చేసిన అనేక సంస్థల్లో, అన్ని విభాగాల్లో సమగ్రంగా అమలు చేస్తున్న సంస్థలలో ఈ ఎస్ సి ఐ ఒక అత్యుత్తమ మోడల్" అని ప్రశంసించారు.



# బోనాల చెక్కులు పంపిణీ

## కార్పొరేటర్ శ్వేత



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలో వైభవంగా బోనాల జాతర నిర్వహించనున్నట్టు కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి తెలిపారు. గురువారం వివిధ ఆలయాలకు ప్రభుత్వం అందించే నిధుల చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వం తరపున ఆలయాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు.

# కొత్త ఎస్టీపీల నిర్మాణ పనుల పరిశీలించిన ఎండి

**జంట జలాశయాల పరిధిలో 4 ఎస్టీపీలు**

**వచ్చే ఏడాది మార్చి నాటికి ఎస్టిపిలను పూర్తి చేయాలన్న ఎండీ అశోక్ రెడ్డి**



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):జంట జలాశయాలలోకి మురుగు చేరకుండా పరిరక్షించడంకోసం కొత్తగా చేపట్టిన 4 ఎస్టీపీల నిర్మాణ పనులను గురువారం జలమండలి ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. సీవరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్ ల(ఎస్టీపీల) నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఎండీ అశోక్ రెడ్డి పేర్కొన్నారు. మొదటగా కొత్వాల్ గూడ ఎస్టీపీ నిర్మాణ పనులను పరిశీలించి.. వేగవంతం చేయమని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఎస్టీపీకి కేటాయించిన భూమిని చుట్టూ ఫెన్సింగ్ చేసి, సరిహద్దులను సరిచూసుకోవాలని సూచించారు. అలాగే, సీవరేజ్ మాస్టర్ ప్లాన్లో భాగంగా కలవని, జీఓ-11 పరధిలో రాని ప్రాంతాన్ని గుర్తించి.. 2050 సంవత్సరం వరకు ఉత్పన్నమయ్యే మురుగును అంచనా వేసి దానిని శుద్ధి చేయడానికి అవసరమయ్యే ఎస్టీపీల నిర్మాణం.. తదితర అంశాలను అధ్యయనం చేయాలని అధికారులను సూచించారు. అలాగే నిర్మాణ సమయంలో కార్మికుల భద్రతకు పెద్దపీత వేయాలని, తప్పనిసరిగా రక్షణ చర్యలను పాటించాలని అన్నారు.

అనంతరం నాగిరెడ్డగూడ ఎస్టీపీలను పరిశీలించిన సమయంలో.. స్థానికులు ఎండీని కలిసి ఎస్టీపీకి ఆనుకుని గతంలో రహదారి ఉండేదని, దానిని అలాగే ఉండేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు. దానికి స్పందించిన ఎండీ.. స్థానిక రెవెన్యూ అధికారులను పిలిచి, పంచనామా చేసి తగు నిర్ణయం తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. జంట జలాశయాల పరివాహక ప్రాంతమైన కొత్వాల్ గూడ, కావ్వగూడ, శంషాబాద్, నాగిరెడ్డిగూడ, అజీజ్ నగర్, బీ. నాగిరెడ్డిగూడ, హిమాయత్ నగర్, చిల్కూర్, మొయినాబాద్, జన్వాడ, మీర్జాగూడ, మియాఖాన్ గడ్డ, శంకర్పల్లి తదితర ప్రాంతాలలో ఉత్పన్నమవుతున్న మురుగు ఈ జలాశయాలకు చేరే అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో నిర్మాణాల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున మరింత మురుగు పెరిగితే జలాశయాలు కలుషితం అయ్యే అవకాశం ఉందని, దానిని నివారించడానికే ఈ 4 ఎస్టీపీల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు.అలాగే, ఈ ఎస్టీపీలను వచ్చే ఏడాది మార్చి నాటికి నిర్మాణం పూర్తి చేయాలని నిర్మాణ సంస్థను ఎండీ ఆదేశించారు.హైదరాబాద్ మహానగరం, ఓఆర్ ఆర్ లోపల 100 శాతం మురుగునీటి శుద్ధి లక్ష్యంగా.. జలమండలి 31 కొత్త ఎస్టీపీల నిర్మాణం పూర్తిచేసి, ప్రారంభించి.. అమృత్-2.0 పథకంలో భాగంగా మరో 39 ఎస్టీపీలను నిర్మాణానికి రూపకల్పన చేసిన విషయం తెలిసిందే. అలాగే వీటితోపాటు జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లలోకి మురుగునీరు చేరకుండా మొత్తం 20 ఎమ్మెల్డీల సామార్థ్యంతో మరో 4 ఎస్టీపీలను నిర్మించడానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించి పనులు ప్రారంభించింది.అందులో భాగంగా రూ. 82.23 కోట్లతో కొత్వాల్ గూడ 6 ఎమ్మెల్డీ, నాగిరెడ్డిగూడ 5 ఎమ్మెల్డీ, హిమాయత్ నగర్ 5 ఎమ్మెల్డీ, జన్వాడ 4 ఎమ్మెల్డీల సామార్థ్యం కలిగిన ఎస్టీపీలను నిర్మించి, జంట జలాశయాలలోకి మురుగు చేరకుండా మళ్లించి శు ద్ధి చేస్తారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్, ఎస్టీపీల అధికారులతోపాటు నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జలమండలి పార్క్‌లో వన మహోత్సవం

**ఎండి అశోక్ రెడ్డి, ఈడి మయాంక్ మిట్టల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం**

**200 మొక్కలు నాటిన జలమండలి అధికారులు**



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచాలన్న సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు జలమండలి ఆధ్వర్యంలో హిమాయత్ సాగర్ జలమండలి పార్కులో గురువారం వన మహోత్సవం-2025 కార్యక్రమాన్ని చేపట్టింది.జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ ఆధ్వర్యంలో ప్రత్యేక మొక్కలు నాటే కార్యక్రమంలో జలమండలి డైరెక్టర్లు, అధికారులు కలిసి దాదాపు 200ల మొక్కలు నాటారు. హిమాయత్ సాగర్ రిజర్వాయర్ సమీపంలోని జలమండలి పార్క్ లో.. ఎకరం స్థలంలో పనస, మామిడి, శ్రీగంధం, నేరేడు వంటి మొక్కలను నాటారు. అలాగే ఇక్కడే 35 రకాల తామర, లిల్లీ జాతుల మొక్కలను ప్రత్యేకంగా పెంచుతూ సంరక్షిస్తున్నట్లు ఎండీకి అధికారులు తెలిపారు.ఇంతకుముందు గ్రీన్ హౌస్ ను ప్రారంభించిన ఎండీ అక్కడి మొక్కలను పరిశీలించారు. ఈ గ్రీన్ హౌస్ లో ఎండవేడిమికి తట్టుకోలేని ఇండోర్, ఆక్సిజన్ మొక్కలైన ఆంగ్లోనియం, క్యాలోతియం, సింగోనియం, స్నేక్ ప్లాంట్స్ లాంటి రకాలను దాదాపు 70 వెరైటీ మొక్కలను పెంచుతూ జలమండలి అధికార కార్యాలయాలలో అలంకరణకోసం ఉపయోగిస్తున్నట్లు ఈ సందర్భంగా అధికారులు ఎండీకి వివరించారు.ఈ కార్యక్రమంలో ఈఎన్సీ డైరెక్టర్ ఆపరేషన్-2 వి.ఎల్ ప్రవీణ్కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్లు సుదర్శన్, టీవీ శ్రీధర్, ఆపరేషన్ డైరెక్టర్-1 అమరేందర్రెడ్డి, పర్సనల్ డైరెక్టర్ ముహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ఫైనాన్స్ డైరెక్టర్ పద్మావతి, సీజీఎం బ్రిజేష్, ఈఓ విజయకుమారి, జలమండలి డీసీఎఫ్ వెంకటేశ్వర్లు, ఆర్.ఎఫ్.ఓ నారాయణరావు, జీఎంలు, డీజీఎంలు, మేనేజర్లతోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వికలాంగులకు 6 వేలు, వృద్ధులు, వితంతువుల చేయూత పెన్షన్ 4 వేలకు పెంచాలి

**కాంగ్రెస్ తమ మేనిఫెస్టో పెన్షన్ పై ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలి**

**ఆగస్టు 13 న ఎల్బీ స్టేడియంలో వికలాంగుల మహా గర్జన**

సీతాఫలమండి, మేజర్ న్యూస్: గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో విహెచ్‌పిఎస్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి సంయుక్త హైదరాబాద్ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి విహెచ్‌పిఎస్ హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ అందే రాంబాబు అధ్యక్షత వహించగా ఎమ్మార్పీఎస్, విహెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల విషయంలో ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని, మాటల్లో ఒకటి, చేతల్లో మరొకటి చెబుతూ పెన్షన్ పెంచకుండా ద్రోహం చేస్తున్నది మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే పెన్షన్ వికలాంగులకు 6 వేలు, వృద్ధులు వితంతువుల చేయూత పెన్షన్ 4 వేలకు పెంచుతామని గద్దెనెక్కి, 18 నెలలు గడుస్తున్నా ఆ హామీలు నెరవేర్చకుండా కాళ్ళులేనోల్ల, చేతులు లేనోళ్ల, కండ్లు లేనోళ్ల పెన్షన్ ఎగగొట్టడం రేవంత్ సర్కార్‌కు తగదని మండిపడ్డారు. 18 నెలలుగా కొత్త పెన్షన్లు ఇవ్వకుండా, పెంచుతామన్న హామీ నెరవేర్చకుండా దగా చేస్తుంటే, ప్రతిపక్ష పార్టీలు, రాజకీయ పార్టీలు మౌనం వహించడం దారుణమని అన్నారు. పెన్షన్ దారుల బాధలు, ప్రభుత్వానికి ఎట్లాగూ కనబడడం లేదు. కనీసం ప్రతిపక్షాలు, పార్టీలకు కూడా కనబడవా? అని ప్రశ్నించారు. పోరాటాల ద్వారానే ఇదివరకు పెన్షన్ సాధించామని మరల ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వికలాంగులు, ఆసరా పెన్షన్ దారులను ఏకం చేసి లక్షలాది మందిని కదిలించి ఆగస్టు 13న ఎల్బీ స్టేడియంలో లక్షలాదిమందితో



వికలాంగుల చేయూత పెన్షన్ దార్ల గర్జన నిర్వహిస్తున్నామని, ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ నెల 15న విహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా మహాసభ నిర్వహిస్తామని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి హైదరాబాద్ జిల్లా నాగభూషణం, చెరుకు నాగభూషణం, కొల్లి నాగేశ్వర రావు, దానమ్మ, కళాజ్యోతి, దయామని, జంగిలి శ్రీను, గోవర్ధన్, వంశి రాజ్ రామచందర్, ఎంఎస్‌పి హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ ఇంజన్ వెంకటస్వామి మాదిగ, టి.వి. నరసింహారావు మాదిగ, డప్పు మల్లికార్జున మాదిగ, సూరారం సుజాత మాదిగ, నలిమల విజయరావు మాదిగ, దావా శివప్రసాద్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# సుద్దాలకు సినారె పురస్కారం : రసమయి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజా కు సినారె పురస్కారాన్ని త్యాగరాయ గానసభలో ప్రధానం చేశారు.పద్మశ్రీ కొలకలూరి ఇనాక్‌బీ డా. సముద్రాల వేణుగోపాలా చారి ఆచార్య ఎల్లూరి శివా రెడ్డి డా. జె. చెన్నయ్య అతిథులుగా హాజరయ్యారు.ఎం కే ఆర్ ఆశాలత వ్యాఖ్యానం అందించారు.డా. సి నా రె సినిగీతాలను గాయనీ గాయకులు ఆలపించారు.అదిగో ఆ మహాకవే నారాయణ రెడ్డి డాన్స్ బ్యాలేను ప్రదర్శించారు. డా. కె ఎన్ రాజేశ్వరి శ్రీధర్ శిష్యులచె ఈ ప్రదర్శన సాగింది

# 'సిగాచి' ప్రమాద మృతులలకు సరైన పరిహారం చెల్లించాలి

**-ఏఐటియుసి, సిఐటియు, టియుసిఐ, ఐఎఫ్ టి యు నాయకుల డిమాండ్**





కాప్రా, మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని "సిగాచి" ఫార్మా కంపెనీలో ఇటీవల జరిగిన ప్రమాదంలో మరణించిన కార్మికులకు సరైన పరిహారం చెల్లించాలని ఏఐటీయూసీ సిఐటియు, టి యు సి ఐ, ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మృతులకు వారుతీవ్ర సంతాపాన్ని తెలిపారు.ఈ సందర్భంగా మల్కాజిగిరి జిల్లా కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ...ఈ ఘటనలోమరణించిన వారి, కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం కల్పించాలని, క్షతగాత్రులకు ఒక్కొక్కరికి రూ.50 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. క్షతగాత్రులకు , ప్రభుత్వమే మెరుగైన వైద్యం కల్పించాలని కోరారు. పరిశ్రమల్లో, ప్రమాదాలు జరగకుండా తగిన రక్షణ చట్టాలను అమలు చేయాలని, కార్మిక చట్టాలను ఉల్లంఘించిన యాజమ్యాలను కఠినంగా శిక్షించాలని కోరారు. ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ కార్యాలయం ముందు తాము ఈనెల 14 న తలపెట్టిన ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటియుసి సిఐటియు టియుసిఐ ఐ ఎఫ్ టి యు నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షుడు కామ్రేడ్, ఏ అశోక్, ఐఎఫ్టియు నాయకుడు కామ్రేడ్ శివ బాబు, టి యు సి ఐ నాయకుడు కామ్రేడ్ ప్రవీణ్, సిఐటియు నాయకులు కామ్రేడ్ ఉన్నికృష్ణ, బాబురావు పాల్గొన్నారు

## ఎన్ఎఫ్ సీ రిటైర్డ్ సీఇఓ కంభంపాటి బలరామమూర్తికి ఘన సన్మానం



కాప్రా, మేజర్ న్యూస్: గురు పౌర్ణమి సందర్భంగా శివ సాయి నగర్ శివసాయి దేవాలయాన్ని ఎన్ ఎఫ్ సీ రిటైర్డ్ సీఈవో, సీనియర్ సైంటిస్ట్ కంభంపాటి బల రామమూర్తి దర్శించుకున్నా రు. ఆయనను పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్య క్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షుడు ఎంపల్లి పద్మారెడ్డి, శివసాయి నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కొండగళ్ల అశోక్, చక్రపాణి, శ్రీరాములు, రమేష్ రావు,ఆష్టం కృష్ణారెడ్డి, బాణా ల రామకృష్ణారెడ్డి, షాబా దామోదర్ రెడ్డి, వల్ల భనేని శ్రీనివాస గాంధీ, మహేష్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, బత్తుల రాజిరెడ్డి, సరి కొండ రమేష్,సత్యనారాయ ణ, నిర్మల నాందేవ్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండువగా సిపిఐ రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవ సభ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పేరుతో ఒక వర్గానికి చెందిన ఓట్లను తొలగించేందుకు ఎన్నికల కమిషన్ ప్రయత్నం చేస్తున్నదని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. బిహార్ మాదిరిగానే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, కేరళ తదితర ఏ రాష్ట్రంలోనైనా ఓటర్లను తొలగించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విషయంలో ప్రజలు, ప్రజాస్వామ్య పార్టీలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. హైదరాబాద్, హిమాయత్ నగర్ లో పునర్ నిర్మితమైన సిపిఐ రాష్ట్ర కార్యాలయం (మఖ్దూంభవన్) ప్రారంభోత్సవం గురువారం కన్నుల పండువుగా జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో రాజా ప్రసంగిస్తూ.. దేశంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించి నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించాల్సిన రాజ్యాంగ బద్ధమైన ఎన్నికల కమిషన్ చర్యలు ఓటర్లకు ప్రమాదకరంగా మారాయన్నారు. అందుకే బిహార్ ప్రత్యేక సవరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడి ముందుకు తీసుకు వెళ్లడానికి లౌకిక, ప్రజాస్వామ్య పార్టీలు, శక్తులను బలోపేతం చేయవలసిన అవసరం ఉందని డి.రాజా అన్నారు. కేంద్రంలో మతతత్వ శక్తులు అధికారాన్ని హస్తగతం చేసుకున్నాయి. ఆ శక్తులు తమ చేతుల్లో ఉన్న రాజకీయ శక్తిని, ప్రభుత్వ అధికారాన్ని ఉపయోగించి రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు, రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన లౌకిక, ప్రజాస్వామ్య, సంక్షేమ దేశాన్ని మతతత్వ, ఫాసిస్టు శక్తులు దేశాన్ని మతరాజ్యంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. అందులో భాగంగానే దేశాన్ని, దేశ చరిత్రను మార్చేందుకు రాజ్యాంగం నుంచి సెక్యులరిజం పదాన్ని తొలగించడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 9వ తేదీన కార్మిక, ఉద్యోగ దేశవ్యాప్త సమ్మె విజయవంతమైందని, ఇలాంటి ఉధృతమైన పోరాటాలను దేశ ,కార్మికవర్గ, పేదల ప్రయోజనాల కోసం భవిష్యత్తులో కొనసాగించాల్సిన అవసరముందన్నారు. కుల, మత రహిత సోషలిస్టు సమాజ నిర్మాణం కమ్యూనిస్టుల లక్ష్యమని అన్నారు.విప్లవానికి నిలయమైన సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూభవన్ కేవలం పార్టీ కార్యాలయం కాదని, ఇది తెలంగాణ రాష్ట్రంలో విప్లవానికి నిలయమని, విప్లవ పోరాట కార్యక్రమాలకు, విప్లవోద్యమ సాహిత్యానికి నిలయమని, ఇక్కడికి వచ్చిన కమ్యూనిస్టు శ్రేణులు పోరాట స్ఫూర్తితో ముందుకు వెళతారని రాజా అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు లౌకిక, ప్రజాస్వామ్య శక్తులలో సిపిఐకి మంచి గుర్తింపు ఉండడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.

**వర్గ దోపిడీ కొనసాగినంత కాలం కమ్యూనిస్టులు ఉంటారు : సురవరం సుధాకర్ రెడ్డి :** ప్రపంచంలో వర్గ దోపిడీ కొనసాగినంత కాలం కమ్యూనిస్టులు ఉంటారని సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సువరం సుధాకర్ స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాపంగా నేడు తీవ్ర సంక్షోభంతో పాటు యుద్ధ వాతావరణం నెలకొందన్నారు. నిరుద్యోగం పెరిగి ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతుండగా, మరోవైపు కార్మికులు, యువత తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ దోపిడీ కొనసాగుతోందన్నారు. ఆ క్రమంలో ప్రపంచంలో పలు దేశాల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తుండగా, భారతదేశానికి ఉత్తరాన ఉన్న నేపాల్, దక్షిణాన ఉన్న శ్రీలంకలో కమ్యూనిస్టులు అధికారం చేపట్టడం హర్షనీయమన్నారు. దేశంలోప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఫాసిస్టు పాలన కొనసాగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ బుధవారం జరిగిన సార్వత్రిక సమ్మెలో 25 కోట్ల మంది పాల్గొని నిరసన వ్యక్తం చేశారని, శ్రామిక వర్గానికి తన విప్లవ జేజేలు అని అన్నారు. తాము విద్యార్థి నాయకులు ఉన్న సమయంలో నిర్మించిన మగ్దూంభవన్ 50 ఏళ్ల తర్వాత పునర్ నిర్మితం చేసిన భవనాన్ని తాను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ.. కెసిఆర్ పాలనలో ధర్నాలు నిషేధించారని, ఇందిరాపార్క్ ధర్నాచౌక్ ఎత్తివేసి, అనేక నిర్బాంధాలు విధిస్తే, అన్ని రాజకీయ పార్టీలకు 'మఖ్దూంభవన్' నిరసనలకు వేదికగా మారిందని గుర్తు చేశారు. లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్షవాదులు ఒక వేదిక మీదకు వచ్చారన్నారు. మావోయిస్టులు కాల్పులను విరమించిన తర్వాత కూడా 'ఆపరేషన్ కాగర్'లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా యుద్ధం ప్రకటించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టులతో ప్రభుత్వం శాంతిపూర్వక చర్చలు నిర్వహిస్తే, దేశానికి ఒక మంచి సందేశాన్ని పంపించినట్టుగా ఉంటుందని సూచించారు. మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపడం లేదని మండిపడ్డారు. సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లి మాట్లాడుతూ .. పేద, ధనిక, కుల,మత,స్త్రీ,పురుష అసమానతలు లేని, సమాజ నిర్మాణానికి , సోషలిస్టు బావాలను ముందుకు తీసుకెళ్లే విషయంలో దోపిడీ వర్గాలకు కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు బావాలు కలిగిన వారే ప్రత్యామ్నాయం అవుతారని తెలిపారు.

# చైనాలోకి "డెక్కన్" రైస్

**యూఎస్ మార్కెట్లో ఇప్పటికే నంబర్ వన్ స్థానం కైవసం,**
**2026 ప్రారంభంలో దేశీయ మార్కెట్లో సంస్థ ఉత్పత్తులు,**
**డెక్కన్ గ్రెయింజ్ ఇండియా డైరెక్టర్ కిరణ్ కుమార్ పోలా**




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : డెక్కన్ బ్రాండ్ పేరుతో రైస్ ఎగుమతుల్లో ఉన్న డెక్కన్ గ్రెయింజ్ ఇండియా తాజాగా చైనాలో అడుగుపెట్టింది. ఇప్పటికే కంపెనీ స్వీడన్, యూకే, జర్మనీ, ఐర్లాండ్,లండన్, యూఎస్, కెనడా, ఆస్ట్రేలియా, ఈయూ,టర్కీలో 30 రకాల భారతీయ రైస్‌ను పరిచయం చేసింది. ఈ స్థాయిలో విదేశీ గడ్డపై విస్తరించిన ఏకైక దక్షిణ భారత బ్రాండ్‌గా స్థానం సంపాదించామని డెక్కన్ గ్రెయింజ్ ఇండియా డైరెక్టర్ కిరణ్ కుమార్ పోలా తెలిపారు. బియ్యం ఉత్పత్తిలో భారత్ తర్వాత ప్రపంచంలో రెండవ స్థానంలో నిలిచిన చైనాలో కంపెనీ ప్రవేశించడం మైలురాయిగా అభివర్ణించారు. యూఎస్ మార్కెట్లో నాన్ బాస్మతి రైస్ విభాగంలో డెక్కన్ ఫుడ్స్ నంబర్ వన్ స్థానం కైవసం చేసుకున్నట్టు చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు వివిధ రాష్ట్రాల్లోని వేలాది మంది రైతుల నుంచి నాణ్యమైన బియ్యం కొనుగోలు చేసి వివిధ దేశాలకు ఎగుమతి చేస్తున్నట్టు వివరించారు. భారత్‌లో త్వరలో ఎంట్రీ..దశాబ్దంన్నర ప్రయాణంలో కంపెనీ 7 కోట్లకుపైగా బ్యాగ్స్‌ను విదేశాల్లో విక్రయించింది. 'మొత్తం అమ్మకాల్లో సోనా మసూరి అత్యధికంగా 60 శాతం వాటా ఉంటుంది. హైదరాబాద్ సమీపంలోని సుల్తాన్‌పూర్ వద్ద అత్యాధునిక జపాన్ సాంకేతికత ఆధారిత రైస్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఉంది. ఈ కేంద్రం సామర్థ్యం నెలకు 5,500 మెట్రిక్ టన్నులు. కంపెనీలో 100 మందికిపైగా ఉద్యోగులు ఉన్నారు. ఇంట గెలిచి రచ్చ గెలవాలంటారు. కానీ రచ్చ గెలిచి ఇంట గెలిచేందుకు సిద్ధం అయ్యాం. 2026 ప్రారంభంలో డెక్కన్ గ్రెయింజ్ భారత్‌లో ఎంట్రీ ఇవ్వనుంది' అని కిరణ్ కుమార్ తెలిపారు.మూడు దశాబ్దాల అనుభవం..బియ్యం వ్యాపారంలో కిరణ్‌కు 30 ఏళ్లకుపైగా అనుభవం ఉంది. హైదరాబాద్‌లోని కొత్తపేటలో 1995లో ఓ రైస్ మిల్లులో ఆరు నెలలు పరిచేశారు. ఆ తర్వాత ఐశ్వర్య ఇండస్ట్రీస్‌లో చిరుద్యోగిగా చేరారు. విదేశాలకు బియ్యం ఎగుమతి చేసే స్థాయికి కంపెనీ ఎదగడంలో కిరణ్ శ్రమించారు. 14 ఏళ్లకు పైగా ఈ కంపెనీలో కొనసాగారు. లండన్ వేదికగా 2008లో డెక్కన్ బ్రాండ్ ఊపిరి పోసుకుంది.



గురుపౌర్ణమి సందర్భంగా చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పలు ఆలయాలను దర్శించుకు న్నారు. సాయినగర్ సాయి బాబా ఆలయం, వాసవి శివ నగర్ శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయాలలో ఆమె ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని సాయిబాబా దీవెనలను పొందారు. **–కాప్రా, మేజర్ న్యూస్**

# గోపీనాథ్‌కు అండగా నిలిచారు.. వజ్రనాథ్‌నూ ఆదరించండి : తల్లి మహానంద కుమారి

రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. మీ అభిమాన నేత మాగంటి గోపీనాథ్ భౌతికంగా మన మధ్య లేకున్నా మీ మనస్సులో ఇంత గొప్ప స్థానం సంపాదించుకోవడం మా కుటుంబానికి ఎంతో బలాన్ని ఇస్తుందని ఆయన తల్లి మాగంటి మహానంద కుమారి ఆవేదనను వ్యక్తం చేశారు. దివంగత నేత మాగంటి గోపీనాథ్ యాదిలో బీఆర్ఎస్ పార్టీ నేత ప్రహ్లాద్ ఆద్వర్యంలో బుదవారం తన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సంతాపసభలో కుటుంబ సభ్యులు తల్లి మహానంద కుమారి, అన్న మాగంటి వజ్రనాథ్, వజ్రనాథ్ కూతురు అనుష పాల్గొని గోపీనాథ్ చిత్ర పఠం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహానంద కుమారి మాట్లాడుతూ వ్యాపారాలు అనంతరం రాజకీయాలకు వచ్చిన నాటి నుండి ఇద్దరు అన్నదమ్ములు కలిసి ప్రజల సేవకే కృషి చేశారు. దురదృష్టవ శాత్తు మీ అన్న మాగంటి గోపీనాథ్‌ను దూరం చేసినా ఇంకో కుమారుడు మాగంటి వజ్రనాథ్ మీకు సేవ చేయడానికి ముందుకు వస్తున్నాడు. ఇంత కాలం గోపీనాథ్‌కు అండగా నిలిచారు అలాగే వజ్రనాథ్‌ను ఆదిరించండి అంటు ప్రజలను విజ్ఞప్తి చేశారు. వజ్రనాథ్ మాట్లాడుతూ తమ్ముడు గోపీనాథ్ ఆశయాలను కొనసాగించే క్రమంలో నేను ఎప్పుడు మీకు అండగా ఉంటు సమస్యల పరిష్కారానికి కృషి చేయడం నా ముందు ఉన్న కర్తవ్యం ఆ దిశగా కొసాగడానికి మీ అందరి సహకారం అవసరమని పేర్కొంటు మాగంటి గోపీనాథ్ గుర్తుగా మహిళలకు గిఫ్టిలను అందజేశారు. అనంతరం ప్రహ్లాద్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు



ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బసవ రాజు, సిద్దార్త, గోపి, బండి రాజు, పెరుక రవి, శ్రీను, మామిడాల రాజు తదితరలు పాల్గొన్నారు.

# జీటీఎస్ బాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు



వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని జీటీఎస్ దేవస్థానంలో ఉన్న శ్రీ సాయిబాబా ఆలయంలో జరిగిన గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న ఆలయ ఈవో గుమ్మడిదల సుధాకర్, భక్తులు.
**వెంగళరావునగర్, మేజర్‌న్యూస్:**

# సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలకి చెందిన పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి ద్వారా మంజూరైన రూ.6,00,000 ఆర్థిక సహాయానికి సంబందించిన మంజూరు పత్రాలను, చెక్కులను గురువారం బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందచే శారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, పురెందర్ రెడ్డి, నాని, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యువెల్లరీ ఎమినెన్స్ అవార్డ్స్ 2025లో కీర్తిలాల్స్ - రెండు ప్రతిష్టాత్మక అవార్డులు



హైదరాబాద్,మేజర్ న్యూస్ : కాలాతీత చక్కదనం, అద్భుతమైన హస్తకళకు పర్యాయపదంగా నిలిచిన ఈ ప్రముఖ బ్రాండ్ కీర్తిలాల్స్ కి జ్యువెల్లరీ ఎమినెన్స్ అవార్డ్స్ 2025లో రెండు ప్రతిష్టాత్మక అవార్డు లు లభించాయని ఆ సంస్థ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంత కుమార్ తెలిపారు. ఈ మేరకు జైపూర్ లో నిర్వహించబడిన జ్యువెలరీ ఎమినెన్స్ అవార్డ్స్ (జేఈ ఏ) 2025 లో

తన శిల్ప వారసత్వాన్ని మరో రెండు ప్రతిష్టాత్మక అవార్డుల తో మిళితం చేశామన్నారు. ఈ అరుదైన గౌరవాలు కీర్తిలాల్స్ ఆవిష్కరణ సామర్థ్యం, అపూర్వ డిజైన్ నైపుణ్యం మరియు కళాత్మక ప్రతిభకు ప్రతీకగా నిలిచాయన్నారు. "డైమండ్/కలర్స్ చెవిపోగులు ఆఫ్ ది ఇయర్", "థీమ్ ఆఫ్ ది ఇయర్: రాయల్ డి' ఆర్ట్" అవార్డులను కీర్తిలాల్స్ పొందింది అన్నారు. తన అసాధారణ కళా దృక్పథానికి అద్దం పడుతూ, సొగసైన ఆభరణాల రంగంలో తన అగ్రగామి స్థానాన్ని మరింత బలో పేతం చేసుకుందన్నారు. ఈ కార్యక్రమానికి నటి షాజాన్ పదమ్సీ హాజరయ్యారని, ఆమె కీర్తిలాల్స్ కి దాని సృజనాత్మక నైపుణ్యం పరిపూర్ణత కోసం స్థిరమైన కృషికి గుర్తింపుగా అవార్డులను ప్రదానం చేశారని చెప్పారు. ఈ అవార్డులు, వారసత్వ హస్తకళను ఆధునిక డిజైన్ సున్నితత్వాలతో సమన్వయం చేయాలనే తమ నిబద్ధతకు ప్రతిబింబం అని, కీర్తిలాల్స్లో, మా మూలాలకు నిజాయితీగా ఉంటూనే, విలాసాన్ని కొత్త దృక్పథంతో పునర్నిర్వచించేందుకు మేము నిరంతరం కృషి చేస్తుంటాం అని చెప్పారు.ఈ ప్రతిష్టాత్మక విజయాలు, సొగసైన ఆభరణాల రంగంలో కీర్తిలాల్స్ యొక్క అగ్రగామి స్థానాన్ని మరోసారి రుజువు చేస్తున్నాయని, డిజైన్, నాణ్యత మరియు ఆవిష్కరణల విభాగాల్లో బ్రాండ్ నిరంతరం కొత్త ప్రమాణాలను స్థాపిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు.

## ఎల్బీనగర్ సైబర్ వారియర్‌కు రాచకొండ కమిషనర్ ప్రశంస



హయత్ నగర్, మేజర్ న్యూస్: రాచకొండ కమిషనర్ జి. సుదీర్ బాబు తలపెట్టిన విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కోసం సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన, అప్రమత్తత గురించి ప్రతిరోజు ప్రజలు ఎక్కువగా గుమికూడి ఉన్న ప్రదేశాలలో ఎల్ బి నగర్ పోలీస్ వారు ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. ఏ విషయంలో ఎల్బీనగర్ పోలీసులను రాచకొండ కమిషనర్ ప్రశంసించారు. ఇందులో భాగంగా ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఎంపికైన వైష్ణవి అనే మహిళా కానిస్టేబుల్ ని ఎల్బీనగర్ క్యాంప్ లో సిపి రివార్డు అందజేశారు.

## రోడ్లను ఆక్రమించుకొని పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు : హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్

హయత్ నగర్, మేజర్ న్యూస్: రోడ్లను ఆక్రమించుకొని పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హయత్నగర్ సీఐ నాగరాజు గౌడ్ హెచ్చరించారు. గురువారం పెద్దంబర్పేట లక్ష్మారెడ్డి పాలెం లో ఉన్న సర్వీస్ రోడ్లో అక్రమ పార్కింగ్, లారీ పార్కింగ్ యాడ్ సమస్యలపై ప్రాథమిక సభ్యులు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి, హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, స్థానిక మాజీ కౌన్సిలర్ కృష్ణారెడ్డి, కాలనీ సభ్యులతో కలిసి పరిశీలించారు. రెసిడెన్షియల్ జోన్ లో ఉన్న పార్కింగ్ యార్డును పది రోజుల్లో తరలించాలని, లేనిపక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పార్కింగ్ యార్డు యజమాని కి నోటీసులు అందజేశారు. పోలీసులు సర్వీస్ రోడ్లో అక్రమ పార్కింగ్ చేసిన వాహనాలకు చలానా విధించారు. రోడ్లపై ఇలాంటి పార్కింగ్ చేయకూడదని వాహనదారులను హెచ్చరించారు.



## వంపుగూడ పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణి...



కాప్రా, మేజర్ న్యూస్: గురు పౌర్ణమి సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమ టి మల్లారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ వాసవి మిత్రమండలి సహ కారంతో గురువారం వంపు గూడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి తదితరులు పాల్గొన్నారు

## భగవంతుని పట్ల మనం ఎలా ఉండాలో సాయిబాబా స్వయంగా ఆచరించి చూపారు : ముక్క దేవేందర్ గుప్తా



నిజాంపేట్ మేజర్ న్యూస్ : భగవంతుని పట్ల మనం ఎంత ఆరాధనాభావంతో ఉండాలో, వినయవిధేయతలు చూపాలో షిర్డీ సాయిబాబా స్వయంగా ఆచరించి చూపారని సీనియర్ నాయకులు ముక్క దేవేందర్ గుప్తా అన్నారు. గురువారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ కాల సాయి బాబా మందిరంలో అంగరంగ వైభవంగా ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పాలాభిషేకలతో పుష్పాలతో ప్రత్యేక పూజలు, గురు పౌర్ణమి వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో సీనియర్ నాయకులు, జర్నలిస్ట్ కాలనీ ఉపాధ్యక్షులు ముక్కు దేవేందర్ గుప్తా పాల్గొని సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సాయిబాబా ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు ఏనుగుల రాజశేఖర్ రెడ్డి సభ్యులతో కలిసి శాలువాలతో సత్కరించి బాబా చిత్రపటాన్ని బహుకరించారు. ఆలయ పూజారి పంతులతో ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల నుండి భక్తులు వేలాదిమంది శ్రీ సాయి బాబాను దర్శించుకుని, అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల పల్లి, లచ్చంపేట గ్రామాలలో బి సి సేన పురుషుల గ్రామ కమిటీ ల ఎన్నిక




జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:10): మండల పరిధిలోని తుమ్మల పల్లి లో, లచ్యంపెట్ లో గురువారం నాడు మండల బి సి సేన అధ్యక్షుడు బోయ చెన్నయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల బి సి సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు. సదర్ శ్రీనివాస్ మాట్లాడుతూ బి సి సేన జాతీయ అధ్యక్షుడు బా ర్క కృష్ణ ఆదేశాల మేరకు కమిటీలు వేయడం జరుగుతుందని ఆయన అన్నారు. జయ శ్రీకాంత్ మాట్లాడుతూ మన బి సి లు అందరూ ఐకమత్యంతో కలసి రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని అమే పిలుపు నిచ్చారు. అనంతరం మండల అధ్యక్షుడు బోయ చెన్నయ్య మాట్లాడుతూ తుమ్మల పల్లి గ్రామంలో గ్రామ అధ్యక్షుడు గా బంగారు సత్యం, ఉపాధ్యక్షులుగా వడ్ల కృష్ణయ్య, చాకలి కుమార్, ప్రధాన కార్యదర్శి గా ఎం. శ్రీను, కార్యదర్శులుగా బంగారు శ్రీధర్, గొల్ల కృష్ణయ్య, కోశాధికారిగా మాఉరి గారి నర్సింలు, కార్యవర్గ సభ్యులు గా బంగారు రాములు, మంగలి వెంకటయ్య, శ్రిశ్రిలం, చాకలి నర్సింలు లు తదితరులు పాల్గొన్నారు.లచ్యంపెట లో నుతనకమిటి. గ్రామ అధ్యక్షుడు గా గౌరిపల్లీ గోపాల్. ఉపాధ్యక్షుడు గా వడ్డే గారి యాదయ్య, కావాలి కృష్ణయ్య. ప్రధాన కార్యదర్శి గా కమ్మరి పేట శ్రీ శేయిలం. కార్యదర్శులుగా వడ్డే గారి యాదయ్య, గొల్ల కృష్ణయ్య లు, కోశాధికారిగా కమ్మరి పేట కుమార్, సభ్యులు గా చుక్క రమేశ్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది అని చెన్నయ్య తెలిపారు. ఈ కార్యక్రమములో చౌదరి గూడెం గ్రామ అధ్యక్షుడు పూర్ర రాజు, ఉపాధ్యక్షుడు అమృతం దామోదర్, పృ ట శ్రీకాంత్ ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రతి మానవుడు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని, దైవచింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. గురువారం గురు పౌర్ణమి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోనీ వివిధ ప్రాంతాల్లో సాయిబాబా ఆలయాల్లో జరిగిన గురు పౌర్ణమి వేడుకల కార్యక్రమాలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో శ్రీ సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగనాయప్రసాద్, మాజీ కార్పొరేటర్ సుజాత, నాయకులు బొబ్బ శ్రీనివాస్, ఏనుగుల రాజశేఖర్ రెడ్డి,



రంజిత్ రెడ్డి, అజయ్ వర్మ, శ్రీశైలం యాదవ్, మల్లేష్, స్థానిక నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే మాడ్గుల మండలాభివృద్ధి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 10): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు మొదలు ప్రత్యేకతెలంగాణలో పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన వరకు పాలకుల పట్టింపులేని తనంతో మాడ్గుల మండలం అభివృద్ధిలో అత్యంత వెనుకబడ్డట్లు మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు, కాంగ్రెస్ సీనియర్‌నేత కొత్త పాండుగౌడ్ అన్నారు. ఉమ్మడి జిల్లాలోనే వెనుకబడ్డ మాడ్గుల మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిల ప్రత్యేక చొరవతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాడ్గుల మండలాభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు మంజూరుచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మాడ్గుల మండల కేంద్రంలో ఈనెల 11న నిర్వహించనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేయడానికి రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ్మా, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు హాజరవుతున్న నేపథ్యంలో పాండుగౌడ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ పేద, మధ్యతరగతివర్గాల ప్రజల ప్రయోజనార్థం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుత పిహెచ్‌సిని 12కోట్ల 70 లక్షల రూపాయల నిధులతో 30 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు ఇప్పటికే ఉత్తర్వులు వెలువరించి శుక్రవారం ఉదయం 9–30 గంటలకు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా చేతులమీదుగా శంఖుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.